శ్రీ చౌడేశ్వరీ దేవి ప్రసన్నః

శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పద్యాల పుస్తకం



Published By:

తొగట వీర క్షత్రియ ఆన్‌లైన్ వివాహ వేదిక
శ్రీ చౌడేశ్వరి మ్యాట్రిమోని

www.srichowdeshwarimatrimony.com



శ్రీ చౌడేశ్వరి అమ్మవారి
జ్యోతుల పాటలు
ఖట్టు పద్యాలు
మంగళ హారతి పాటలు

ఖట్టు పద్యాలు

ఖట్టు పద్యాలు..

పద్యము...1

అంబ నీవే ---- జగదాంబ నీవే
కాళి నీవే------- మహాంకాళి నీవే
దుర్గ నీవే-------కనక దుర్గ నీవే
జ్యోతి నీవే------ఆదిపరంజ్యోతి నీవే
శక్తి నీవే ----------ఆదిపరాశక్తి నీవే
చండీ నీవే--------చాముండి నీవే
చల్లంగ మమ్మేలు చౌడమ్మ నీవే

అందముగ ఆ నందవరమందు
నెలకొన్న నైకదాంబ
సరస సద్గుణ నికురాంబ
శ్రీ వీర చౌడమాంబ..



పద్యము...2

కనక రత్నముచీర కాశిగా కట్టి
రత్నాల పోర్చి రవిక తొడగి
మానిక్యములు బొట్టు నొసటన దాల్చి
ముత్యాల కమ్మలే మోహనాంగి

శని కేశరంబులు సభ కట్టు జల్లునే
నీలాలు వజ్రాలు మేడలంబు

వడిబాకు గుర్రం వారంపు గజ్జేలే
బో పట్టు పట్టెడ బొడ్డుగంట

వీరంటి నెక్కించి నంతలో ఆకాశ
మండలం అదిరిపడెను
మిగిలి భూభాగం భగ్గు భగ్గుమనును

అందముగ ఆ నందవరమందు
నెలకొన్న నైకదాంబ
సరస సద్గుణ నికురాంబ
శ్రీ వీర చౌడమాంబ..

పద్యము...3

కాశికా పట్టనంబు కదలి బ్రహ్మల వెంట
ప్రతిమ మీరగ సాక్షి పల్కినావు
మార్గంబురాగను ముందెత్తి గుంపులా
మెందెట్టు ద్రైవము చెందినావు
అష్టదిక్పాలకుల అశ్చర్యమొందగా
రక్షించి పొడబొబ్బ పెట్టినావు
తొల్ల తొగటవారికినీవు
తోడు నీడై నిలచి
బిరుదులు గెల్పించి ఇప్పించి ఇచ్చినావు
జగలోక మాత నిన్ను నుతింప
బ్రహ్మకైనా వశముగాదు


అందముగ ఆ నందవరమందు
నెలకొన్న నైకదాంబ
సరస సద్గుణ నికురాంబ
శ్రీ వీర చౌడమాంబ..



పద్యము..4

కన్ను లెర్రగ జేసి గండ్ర గొడ్డలి భూని
బండ వాసుని తలపిండి చేసి
మహిషాసురుని బట్టి తలగొట్టి
పీఠంబు తగుల నరికి
శంభునీ శంభునీ శూర కత్తుల చేత
రణములో " కోబలి " అని కోటి భూతాలను కొవ్వ కండలార్చి
అట్టి శక్తి నీవిట్లు అలిగి వున్న
కారనంబేమో వినిపించ ఓ కరుణతోడ

అందముగ నందరముందు
నెలకొన్న నైకదాంబ
సరస సద్గుణ నికురాంబ
శ్రీ వీర చౌడమాంబ



పద్యము...5

బ్రహ్మదేవునిబట్టి పండ్లూడ గొట్టి
యమధర్మరాజుని యముక లిరిచి
దక్షుణి తలగొట్టి తగురు తలంటించి
విఘ్నేశ్వరుని బొజ్జ విరగదన్ని
శర భావతారవై చెంగించి లంఘించి
అరికాల చంద్రుని అనగ బట్టి
అష్టదిక్పాలకు వరమందు

అందముగ నందరముందు
నెలకొన్న నైకదాంబ
సరస సద్గుణ నికురాంబ
శ్రీ వీర చౌడమాంబ

పద్యము...6

ఘన గాంభీర్య నాదంబుతో
కలశంబు పూజించితే
కలశంబులో నిలిస్తివే
అంబ జగదాంబ
బండారు చేపట్టి ప్రతిమ గావించితే
బండారు ప్రతిమలో నిలిస్తివే
అంబ జగదాంబ
పొందుగనియొక్క బోనంబు కడవగావించితే
బోనంబు కడవలో నిలిస్తివే
అంబ జగదాంబ
ఖండ ఖండములనే ఆదిపరంజ్యోతి ముట్టించితే
ఆది పరంజ్యోతిలో నిలిస్తివే
అంబ జగదాంబ
బయలు వెల్లిన చోట
బహు ఉగ్రదుష్టితో
నిన్ను నమ్మిన వారిని
నిజముగా రక్షించు
అంబ జగదాంబ
సత్యము గల తల్లివమ్మా
సకల రాక్షసుల సంహారీ
నిత్య పూజలు గైకున్న



అందముగ నందరముందు
నెలకొన్న నైకదాంబ
సరస సద్గుణ నికురాంబ
శ్రీ వీర చౌడమాంబ

పద్యము..7

ఆహా శాంభవి
ఆహా శాంభవి
ఓం నమో శివాయని
పృధ్వీ నీవే
భువనంబులు నీవే
సప్తదాపంబులు నీవే
పంచాక్షరి నీవే
పరమ కళ్యాణినివి నీవే
అగోర రాత్రులు నీవే
జగత్ జ్యోతి నీవే
ఇందు నీవే
విరగోని - తపోలోకం
నాగలోకం - నరలోకం
గంధర్వ లోకం - దేవలోకం
యేడేడు పద్నాలుగు లోకాలు
వెదకి సాధించితే
పగవాని మంత్రంబు

పాటు తెలియకుండా

జపము చేయవే

మంత్ర దేవత దైయ్యం

పిశాచులు

ముక్కోటి ముని గుంపులు

అష్ట దశ నవగ్రహంబులు బట్టి మింటికిన్ కాటిలో ఉన్న పీనుగును

నోట కరచుకొని

రక్తంబు ఆరగింతువే

రణ వీర మండలి

మిన్ను కట్టుమా

మన్ను కట్టుమా

చక్రాల కట్టుమా -చక్రభూతాలకట్టుమా

వేయి కోట్లు - వేయి లక్షలా

యోజమాలివై

ఆరవై ఆరు పంపులు బట్టి

జడలు దాల్చి

కట్టు విద్యలకెల్ల నీ భద్రాయుధంబులచేత

నీ బండారు ఆత్మకు ఇచ్చి

సకల నక్షత్ర రోగాలన్ని

నివారనై పోవును కదా

అందముగ నందవరమందు

నెలకొన్న నైకదాంబ

సరస సద్గుణ నికురాంబ

శ్రీ వీర చౌడమాంబ..

పద్యం...8

ఆహాశాంభవి ఆహాశాంభవి
శక్తి యో శక్తి,
శక్తి స్వరూపిణి,

సాక్షాత్తు జగన్మాత,
సృష్టిలో సకల జీవులకు మూలకర్తవు నీవు, నిన్నే దైవముగ బావించి,
నువ్వే లోకమని జీవించి,
నీ కోసం ఉపేక్షించి, నిన్నే కొలిచెదము,

సమస్త భూమండంలంలోఎన్నెన్నో జీవరాసులు,
నీ దర్శనం కోసం ఎదురు చూసెనే,
దర్శనం ఇయ్యవే రుద్రకాళేశ్వరి,
సాక్షాత్తూ ఆదిపరంజోతివై దర్శనం ఇవ్వ,
నిజస్వరూపినై దర్శనం ఇవ్వ



అందముగ ఆ నందవరమందు
నెలకొన్న నైకదాంబ
సరస సద్గుణ నికురాంబ
శ్రీ వీర చౌడమాంబ..

1.....!! పార్వతి పుత్రుండు !!

పార్వతి పుత్రుండు పరమేశ్వరుని చూడ
ఎలుక వాహనమెక్కి వెళ్లనో వేట
అమరులు బెనకయ్య ను ఆత్మలో తలచేరు
సంతోష మాయనే స్వామి గణనాథ

హర హర మిము తలతు హరుణి పుత్రుండు
సకల విద్యల గురువు స్వామి గణనాథ
సిద్ధ విద్యల గురువు స్వామి గణనాథ
హర హర మిము తలతు హరుణి పుత్రుండు

విష్ణు బ్రహ్మదేవు డీశ్వరుడు మొదలుగా
మదిలోన బెనకయను మరువక తల చేరు
సార్వభౌములుతోన సాధించు త్రిపురాలు
కైలాసవాసుడై కార్యాణ గెలిచే

హర హర



ఎన్నగల దేవతలు యెంచేరు బెనకయను
కలికి వైభోగములు కలకాల మిలలోన
వ్యాస వాల్మీకులు బెనకయను కొలువంగ
సప్తమా రుషులకే స్వామి గణనాథ

హర హర

వేద శాస్త్రములందు యెంచేరు బెనకయను
మోదము తో సిద్ధు లే మ్రొక్కి కొలవంగా
సంగీత సాహిత్య సరస విద్యల కెల్ల
రవికోటి తేజకుడు రాజు బెనకయ్యా

హర హర

కురుచ నీ పాదంబు గుజ్జు రూపం బొజ్జ
ఏకదంతము తొండ ఏనుగా రూపమై
కావించే గుజ్జిము సరవయ్య మదిలోన
గౌరమ్మ నీ కొడుకు కరుణతో వెలసే.

హర హర



2....!! శ్రీ గణాధిపతి పదము !!

శ్రీ గణాధి పతిని పూజ
చదువులకు నీవు ముందుగా
ఆగమా పౌరాన వేద
ఆరు శాస్త్రములందునూ

హస్తి ముఖమున యేక దంతము
అంబ దొరగెటి నాదము
మస్తకాది శేష మూరిత
మూసకాది గమనమూ

వస్త్ర కాంచన భూషణంబులు
విద్య కవిజన హృదయమూ
ప్రశ్న జేతుము నిన్ను మదిలో
భక్త వరదయ కావుమా

!! శ్రీ గణాధిపతి !!

మల్లె మొల్లా విరులు తెచ్చి
ముందుగా పూజింతుమూ
తెల్ల కాల్వలు దేవ దారలు
దాళిమా కుసుమాలను

అలసు వాసన గంధ పరిమెల
అగరు కస్తూరి పుణుగునూ
సలలి జవ్వజి మేనభూశి
సాంబ్రాణి కడ్డిలు

!! శ్రీ గణాధిపతి !!

పెరుగు పాయస పాలు అన్నము
భూరె గల పరమాన్నము
గారెగల రుచు పత్తి కాయలు
కర్జయాలు తేనెలూ

అరటిపండ్లు అతి రసాలు
నేత మామిడి కూరగాయలు
నేరడీ మామీడి మంచి
నెయ్యి పప్పు సొండీగలు

!! శ్రీ గణాధిపతి !!


అష్ట గంధము నలరి పూత
అష్ట విరులా పూజ గొంటిమి
ఇష్టాన్న భోజనంబులు
ఇప్పుడు సల్పుము స్వామికీ

ఇష్ట విల్యము ఆకు వక్కలు
యుక్తముగ కర్పూరమూ
శ్రేష్టమైన లవంగాలు
జాజికాయ పత్రెనూ
అగరుపన్నీ రాలతోనా
అప్పుడు పొంకము చేయగా

!! శ్రీ గణాధిపతి !!

సొగసుగా ఈ విధము మీదనూ
శుభ ముహూర్తము లందునూ
సకల ఇష్టా భోగ భాగ్యము
సర్వ సంపద లిచ్చునూ
అకాలంక భీమలింగా
ఆది గణపతి నాయకా

!! శ్రీ గణాధిపతి !!



3.....!! కదిలెను చౌడమ్మ!!

కదిలెను చౌడమ్మ ఘణత తోడుత
గంభీర నాదంబులతో
గొడుగులు పడిగెలు గోరశంఖులు
యింతటి శిద్దులు విరిజడలు

రంతులు చేయగ రాజు చౌడమ్మ
రానువు కదిలెను మెరవనితో
సాటిలేని దైవము శంకరి
చల్లంగ గొలువండి ప్రజలారా

యప్పుడు మనకు ఇచ్చిన వరములు యే కొదవలేదు
తప్పక గొలువండి దారుని లోపల
దైవము మనకే చౌడమ్మా
కులదైవం మనకే చౌడమ్మా

!! యప్పుడు !!

బాకులు వలెనా బల్లెపు వేటలు
మోకులు గూడక యేకముగా
మేటి కదుపులా మెగాములెల్లా
సోపుట పెట్టిరి సోద్యముతో

గానేసుని గట్లా నడుమున
పట్టిరి కొట్టిరి మృగములను
తెచ్చిరి వీరులు చౌడమ నగరికి
తెలివితో గొలువండి ప్రజలారా !
చల్లంగ కొలువండి ప్రజలారా !

!! యప్పుడు !!

పంచమ జ్యోతులు పరంజ్యోతులై
బాగుగ దూర్వాస మలయ్యకూ
ఎక్కువయిన మా వీరశాసనలు
యిచ్చిరి మలయ్య వీరులకూ

స్వామి ఏలినా గుర్రము సరవయ
స్వామీ దేవర పాలి చౌడమ్మ
సీమ తొగట ప్రజలందరూ గూడి
శివాలక్ష్మిని కొలువండమ్మా!
మహాలక్ష్మిని కొలువండీమ్మా !

!! యప్పుడు !!



4....!! నడిజామున !!

నడిజామున నిన్నడిగిన వరములు
వడిగా నియ్యవె ఓ చౌడూ
పుడమిలోన నీ భక్తుల కభయము
యిచ్చెదవని నీవు తప్ప వద్దుమా.

!! నడిజామున !!

వేములతియనై వేగతినైనా
పాములు విషములు పడిపైనా
ప్రేమ విడుతురా నీదాసుల యెడ
సోమన మూర్తికి ఆసక్తి

!! నడిజామున !!

కంచు పగిలినా పెంకు కరిగిన
పంచామృతము విషమైనా
వంచన లేమిటి కాత్రికులాతో
పంచాముఖముల పారంజ్యోతై

!! నడిజామున !!

వేదములన్నీ దర్భురులైనా
వేల్పులు మూర్తులు దప్పిననూ
బేదము చేయక నీ దాసుల యెడ
ఆదిమూర్తి అఖిలాండ పతీ.


!! నడిజామున !!

వారధి చెలియలు మేర మీరిన
వసుమతి గిరగిర తిరిగిననూ
భారము నీదే ఆర్తులు బ్రోచే
భద్ర కీర్తి విశ్వాసక్తి

!! నడిజామున !!

రవి చంద్రులు ఒక రీతి నడిచిన
లవణము చప్పిడి లాగైన
భువిలో నీకడ ధీరుడు ననియే
పాలించవే గురుగుంట్ల పారాశక్తి

!! నడిజామున !!



5.....!! శరణు శరణు చౌడమ్మా !!

శరణుశరణు చౌడమ్మా నీకు
నీ సేవకులకు శరణూ
శరణు శరణు గురుతిరిగిన గుర్రము
సరవయ పాదములకు శరణూ

!! శరణు శరణు !!

చలగుచు వేద పురాణాశాస్త్రములు
కరుణ తెలుపు కవి జనములకూ
కలకాలము నిను కొలిచిన కాళి
దాసు పాదములకు శరణూ

!! శరణు శరణు !!

యల్లలోకముల తల్లివి నీవై
యల్లములో రంజిల్లు చునూ
చల్లని నీకృప కలిగిని పల్లా
ఓబయ పాదములకు శరణూ

!! శరణు శరణు !!

అండ జగముల ఖండజ్యోతివై
దండిగ వెలిగెడి ద్రైవము నీవే
పండితుడగు బండారు కేశవులు
పాద పద్మములకూ శరణూ

!! శరణు శరణు !!

అమ్మలుగన్నది అమ్మను తనలో
నమ్మిన తన కతులిమ్మయినా
అమ్మగారి చౌడయ్య పాదములు
అపుడిపుడనకుండా శరణూ

!! శరణు శరణు !!

ధరలో నీ దాసుల శరణములకు
శరనుడు నా దారిద్రములు
తరిమి శిరులు మా కొసగిన గురుగుంట్ల
చౌడమ్మ పాదములకు శరణూ.

!! శరణు శరణు చౌడమ్మ !!

6.....!! చౌడమ నీవుండేటి!!

చౌడమ నీ వుండేటి సంపూర్ణ
స్థలము తెల్పవే నాతోనా
కవి జనముల సింహాసలపై నెప్పుడు
కవిని జెప్పమను చున్నావో

దివిజులు మ్రోయుచు దివికేగుదువో
రవి నడిపెటి రథమెక్కితివో
పవనుని వశమై ప్రాణ వాయువులు
అవిరళముగా ఆడించెదవో

!! చౌడమ నీవుండేటి !!

కుదురమ్మోయని కూర్మమవుదువో
అదర్వణ వేదములు కాచెదవో
ఉదర పోషణము పూర్వి జీవివై
బాజాదరివై వున్నావో

!! చౌడమ నీవుండేటి !!

యుగయుగములను గగనమవుదువో
తిక తారకలై వెలిగెదవో
అగనితముగ మేఘంబులు నీవై
జగతివృద్ధి జరిపించెదవో

!! చౌడమ నీవుండేటి !!

కల్పవృక్షములు కల్పించితివో
అల్పవతారుల గూల్చెదవో
వేల్పులు కాది మహేల్పు విష్ణువని
తల్పం బై తగనున్నావో

!! చౌడమ నీవుండేటి !!

అంభరముగ శశి బింభమవుదువో
కుంభిని జంతు కుటింబినివో
అంబవు నీవు శ్రీ గురుగుంట్లమ్మా
ఆనందంబై వున్నావో...

!! చౌడమ నీవుండేటి !!

7..... !! అమ్మా గురుగుంట్లమ్మా !!

అమ్మా గురుగుంట్లమ్మా వేగమె
రమ్మా మాపాలిట నీవు
యిమ్ముగ మమ్ము కాపాడుకొన్న నీ
తమ్ముడీరభద్రుని తోడు
!! అమ్మా గురుగుంట్లమ్మా !!

తల్లికి దయ లేకుంటేను
పర తల్లులకే నిర్దయ కాదా
తల్లివి నివు మముబ్రోవకున్ననూ
నీ తల్లి భూమి దేవర తోడు
!! అమ్మా గురుగుంట్లమ్మా !!

ఆక్రమింపవే అసురుల నెల్ల
సుకుర్త శాలివి సురులకును
వక్రములను విడ దృంచకున్న నీ
శక్తి చేతి చక్రము తోడు
!! అమ్మా గురుగుంట్లమ్మా !!

దశచ దర్పువుని గర్పుండా
దశ నామంబులు హరి పొగడ
దశముగ మా దశ నిల్ప కున్ననీ
ముసలి తండ్రి శంభుని తోడు
!! అమ్మా గురుగుంట్లమ్మా !!

అర్ధరాత్రి నీ పాద పూజనము
అర్థితో సేవింపుదు మమ్మా
హద్దు పద్దు పాలింప కున్ననీ
ముద్ధ శిద్ధ గణపతి తోడు.

!! అమ్మా గురుగుంట్లమ్మా !!

ముని తొగముని గన తనయుల వేడితే
మనసు దీర సుతులిస్తి వటా
అని జన్మము కృప జూడకున్ననీ
ముని జనముల సంతతి తోడు
!! అమ్మా గురుగుంట్లమ్మా !!.

అను దినముల నీ సేవ శ్రేష్ఠులకు
ధన ధాన్యము దయ సేతువుమా
దిన గండము దిగ బ్రోవకున్ననీ
సనకాది మునీంద్రులతోడు
!! అమ్మా గురుగుంట్లమ్మా !!

సప్త కోటి మంత్రార్థ మాయలకు
సర్వ నిర్వితము నీవమ్మా
క్లుప్తము మము కృప జూడకున్ననీ
గురుగుంట్ల తల్లి పాదముల తోడు

!! అమ్మా గురుగుంట్లమ్మా !!

8....!! ఏమమ్మా గురుగుంట్లమ్మా !!

ఏమమ్మా గురుగుంట్లమ్మా ఇక
ఎప్పుడు మము రక్షించెదవూ
ఆవక మున్నూటరువది రోగము
అన్నిటికిని ధన్మంత్రివి నీవై

!! ఏమమ్మా గురుగుంట్లమ్మా !!

సలి వెలలు వలుగప్పినగాని
యదు దేహము సలి యలివౌనా
సలలిడ చిన వస్త్రము లేమిటి కని
సామెత్రైన నీ వినలేదా
సజ్జనుల మాట నీ వినలేదా

!! ఏమమ్మా గురుగుంట్లమ్మా !!

వ్యాధికి ఔషదమిస్తే కాని
వ్యాధి నరుల కది యలి వౌనా
వ్యాధి మాన వైద్యుని ఔషదమని
యెందు కనిన నీ వినలేదు
సజ్జనుల మాట నీ వినలేదు

!! ఏమమ్మా గురుగుంట్లమ్మా !!

అదును వేల పదునైతే గాని
పృథ్వీ పంట లదికంభౌను
అదునుకు లేనిది యాల పదును అని
అనిన మాట నీ వినలేదా
సజ్జనుల మాట నీ వినలేదా

!! ఏమమ్మా గురుగుంట్లమ్మా !!

జలది దాటి నావైతే గాని
జగతి నరుల కది అలివౌనా
జలది దాటిన నావ యేటికని
సామెత్తైన నీ వినలేదా
సజ్జనుల మాట నీ వినలేదా

!! ఏమమ్మా గురుగుంట్లమ్మా !!

శరనుల పాలిట దైవము కలిగితే
స్థిర లేనిట దైవంబౌనా
సిరులిచ్చుట దైవంభౌనా
స్థిర కళ్యాణం బడిగితినే గాని
గురుగుంట్ల తల్లి నీ వినలేదా
సజ్జనుల మాట నీ వినలేదా.

!! ఏమమ్మా గురుగుంట్లమ్మా !!

9....!! యేదో చౌడమ !!

యేదో చౌడమ నిజరూపము
నా కన్నులకిప్పుడు చూపు
దేవి నువ్వు చూపకున్నను
తల్లీ నువ్వు చూపకున్నను
ఆది విష్ణువు పాదము ఆన
శ్రీ మహావిష్ణు పాదము ఆన

ఆది వేదముల కాదారంబై
ఆర్తుల సేవింపుదురట మీ
పాదంబులు కనుపరుచుకున్న నీ
మీద శంకు చక్రము ఆన

!! యేదో చౌడమ !!

నిలకడు భక్తులు నీ మహిమలు బహు
చులక తనంబున చూతురట మీ
పిలచిన ప్రతి పలుకు కున్న నీ
స్థితి గర్వ పరశివు ఆన

!! యేదో చౌడమ !!

సతతము నీ సన్నుతి గల బుధులకు
అతులిత అభయము లిస్తివి మాకు
చతుర కరంబులు చూపకున్న నీ
శిరి తొలుగుట శ్రీ పార్వతీ ఆన

!! యేదో చౌడమ !!

అక్షరమని యెకాక్షరి మంత్రము
దీక్షిత దీనుల బ్రోవుమట
నిక్షేపంబై నిలుపకున్న నీ
శ్రీలక్ష్మిదేవి పాదము ఆన

!! యేదో చౌడమ !!

పరమాత్మ పరబ్రహ్మము నీవని
అరుదుగ ఆనతి జేశెదమూ
శరనుడనిను దిగ నాడుకున్న నీ
గురుగుంట్ల చౌడు పాదము ఆన.

!!యేదో చౌడమ !!

10...!! ఓ చౌడమయని !!

ఓ చౌడమయని నేనే పిలిచితే
ఓహోయని పలుకవదేమీ
భూ చక్రంబున బుధులనుబ్రోచే
బిరుదు నీకు సాయంబైతే

మాల్మితోన మమ్మోలువ దేమి
కల్మష కసకస పోదుడచీ
వాల్మీకులకు శ్రీరామాయని
వరమిచ్చుట సత్యంబైతే

మాతై మా మతి నిలవేమీ
మాపాతక పరమార్థములనచే
సుతుడు చెప్పిన శౌనకాదిముని
సృతులన్నియు సత్యంబైతే

!! ఓ చౌడమయని !!

గౌరవముని మముగనవేమీ
మా గోర దుర్గశర గోల్పరచే
గౌరీశుడు యీ దశ చదుర్భవుని
వారకనాయుడ రావేమీ
మా దారిద్రము దరి కోల్పరచే

బారత కథ వేద వ్యాసులకు
ప్రాప్తించుట సత్యంబైతే

!! ఓ చౌడమయని !!

వేగశిరులు మాకియవేమీ
మారోగ రతములన్నియు మాన్పి
భాగవతామృత సారము త్రిసులకు
ప్రాప్తించుట సత్యంబైతే
నీవు ప్రబలించుట సత్యంబైతే

!! ఓ చౌడమయని !!

శంకరిమయు చేకొనవేమి
మా కింకర క్రీలట తెగబాపి
అంకుర జీవుల ఆది బ్రహ్మనా
నొసటది వ్రాసుట సత్యంబైతే

!! ఓ చౌడమయని !!

కరుణతో మయు కనుగొనవేమీ
మా దురిత దుర్బలము ముదునుమాడి
తరతరమున ఈ తొగటవారకి
తల్లివగుట సత్యంబైతే

!! ఓ చౌడమయని !!

దన్యుల గాచుట తిగవేమీ
నేనున్యుడనను గాచుట నిజమూ
అన్నియూ గురుగుంట్లమ్మా నీవై
వున్న దిపుడు సత్యంబైతే

!! ఓ చౌడమయని !!

11....!! ఆవేశముగ !!

ఆవేశముగ ఓ చౌడమయని
యేవేళను వేడిన గాని
భావములో నీ సేవకులకు సౌ
భాగ్యము లిచ్చి కృతార్థుల శేయవె

!! ఆవేశముగ !!

రాక్షస సంహారి రావోదుష్టుల
శిక్షించని సుజనుల మాన్పు
యీక్షణమిటు రాకుంటే ద్రుష్టుల
శిక్షించని పాపము నీదే

!! ఆవేశముగ !!

ఆసన్నంబై రావో ఈశ్వరి
బాసతప్పి నివు రాకుంటే
కాశిలో వెయ్యి గోవుల గొంతులు
కోసినంత పాపము నీదే

!! ఆవేశముగ !!

దేవత యోగము రావో తొగముని
గోత్రు మన విని రాకుంటే
దేవ బ్రాహ్మల మాన్యము తీసుక
కావర నరజన గతి నీదే

!! ఆవేశముగ !!

ధాత్రికి దైవము రావో తొగముని
గోత్రు మన విని రాకుంటే
పున్యులు మిత్రులు పున్యుల జంపిన
సాత్ర జనన పాపము నీదే
!! ఆవేశముగ !!

శాశ్వత శాంభవి రావో నీవు
మాకు ఐశ్వర్యము లివ రాకుంటే
విశ్వగాత గురుగుంట్ల చౌడమ
విశ్వా నరజన గతి నీవే
!! ఆవేశముగ !!

12...!! శ్రీకారంబుగ !!

శ్రీ కారంబుగ లోకము లేలిన
సృష్టికర్తవమ్మా నీవు
పానుగంటిలోన పరగ నాటించిన
బాలవోయమ్మా

ముందుగ ముగురు మూర్తుల కన్న
ముదితవు ఓయమ్మా
నీవు యే కాండ్లమున నీవు
యల్లలోక మందు వెలియ జేసితిమమ్మా

ఆకాశ వీధిన త్రిపురాలు మూడు
అవని గూల్చితి వమ్మా
నీవు రాకాశి మూకలు చికాకు పరచిన
శివుని పుత్రివమ్మా
!! శ్రీకారంబుగ !!

చక్కగా శంకరుని చమటాన చట్టు రాతి బుట్ట తివమ్మా
నీవు సకలా యుధంబుల సరగూన అసురుల శిరసు గొంటివమ్మా

రక్త బీజుని గొట్టి రక్త మారగించి రణము గెల్చి తివమ్మా
నీవు గాంధారి దైత్యుల యిద్దారిని గూల్చి గద్ది నిల్చి తివమ్మా

!! శ్రీకారంబుగ !!

యేడుకతోన యేడేడు భువనాలు
యెరుక చెప్పితివమ్మా
నీవు బహుని పాపము బొంది బహు
దేశములుతిరిగి బిక్షమెత్తి తివమ్మా

అసురుల బాధకు అమరుల వేడిన
అభయ మిచ్చి తివమ్మా
నీవు అసుర బిరుదు గెలిచి
అరికాల పద్మము అమెరె నోయమ్మా
!! శ్రీకారంబుగ !!

ద్వాపర యుగమున మా అయ్య కృష్ణుని తోడు బుట్టితివమ్మా
నీవు గంఢ్ర కత్తెర యందు గనుతించి విక్ర మార్కుగాంచి తివమ్మా

నీవు కై తప్పి కాళీ దాసుల వేడితే కమ్మ లిస్తీవమ్మా
నీవు పాంచాల రాజుకు పరగ జన్మించిన బాల వోయమ్మా
!! శ్రీకారంబుగ !!

భూమి లోపల పున్య పుష్టాండ జామునికి పుత్రలిచ్చి తివమ్మా
నీవు తోగట వీరుల పాలు తోడు నీడైనట్టి తోయు జాక్షివమ్మా

నీవు ధరలోన గుర్రాము సరవయ్య నేలిన దైవము ఓయమ్మా
నీవు కరుణించి కృప చూడు కంద నూలు చౌడు ఓయమ్మ .

!! శ్రీకారంబుగ !!

13....!! శ్రీకారముగా !!

శ్రీ కారముగ లోకామేలే
శివుడే వీడురా- హరుడు
ప్రాకాటముగా భక్త జనుల
పాలినాడురా
భూతానాతుడని యటి పేరు
పొందినాడురా హరుడు

ఘూతమైన విషము ద్రావి
గడచినాడురా
సీతారాముల చేత పూజ
కొన్నా వాడురా హరుడు
నాతీ కర్త దేహమిచ్చి
నట్టి వాడురా
!! శ్రీకారముగా !!

కొండయిల్లు గొప్ప జేసు
కున్నా వాడురా హరుడు
దండి రక్కసూల తలలు తరగి నాడురా
నిండిపారె జలనిధి జడలో నిల్పినాడురా హరుడు
కుండలీ భూషణములంతా కోరినాడురా

!! శ్రీ కారముగా !!

స్వాహాయని యటి మంత్రములతో వచ్చినాడురా హరుడు
కుంహ్మకులను బట్టి ధరలో గూల్చి నాడురా

దేహమంతా భూతి పూత దీర్చి నాడురా హరుడు
మోహజలధిలోన జనులను ముంచి నాడురా

!! శ్రీ కారముగా !!

గుట్టుతోన బ్రహ్మ శిరము గొట్టి నాడురా హరుడు
అట్టి జగములందు బిక్షము అడిగినాడురా
ముట్టు చీర నెత్తి బెట్టి మోసినాడురా హరుడు
చట్టూ రాతి రూపు తానై వెలగినాడురా హరుడు

!! శ్రీ కారముగా !!

పెక్కు జాతి భేదాములతో పెరిగి నాడురా హరుడు
ముక్కంటయ్యను తనలో తానై మరచి నాడురా

మిక్కిలి పరతత్వమందు మెరగి నాడురా హరుడు.
అక్కరాతో కదిరి శ్రీ హరి అయ్యి నాడురా

!! శ్రీకారముగా !!

14....!! వన్నే గల్లా పదము !!

వన్నే గల్లా మేనా భూతిపూసినాడురా హరుడు
కన్నుల పులి చర్మము గప్పి నాడురా
మాయదారి జంగమయ్య వచ్చి నాడురా హరుడు
కాశీలో వీరుడయ్యి నిలచి నాడురా

పంచాముఖముల బ్రహ్మ పునక బట్టి నాడురా
కాశీలో బిక్షమూలు అడిగి నాడురా

గంగా శివ స్నానములు చేసినాడురా హరుడు
ఘనమైన బసవ నంది యెక్కినాడురా
గజాశూల ఒకటి చేత పట్టినాడురా
హరుడు పెక్కు రాక్షసుల పేర్లు అనిచి నాడురా

!! పంచాముఖములు !!

దుర్గా శివస్నానమూలు చేసినాడురా హరుడు
వేడు కతో గంగా భవాన్ని యెత్తి నాడురా
కాచియున్న భూతములను పిలచి నాడురా హరుడు
అభూతికి మేక పోతును అడిగి నాడురా

!! పంచాముఖములు !!

పాడలి చర్మమువకటి పైన కప్పి నాడురా హరుడు
వేడూకతో శృంగినాదము పట్టి నాడురా
అర్ధరాత్రి పూజలందుకున్నా వాడురా
హరుడు వేడూకతో కోడిపల్లె మల్లయ్య దేవుడు

!! పంచాముఖములు !!

పసిడి రత్నము పావు కోల్లు మెట్టి నాడురా హరుడు
మెట్టి అష్ట లోకముల జూచి నాడురా
జూచినట్టి కోడిపల్లెకు వచ్చి నాడురా హరుడు
వచ్చి యాపమాను నీడను నిలచి నాడురా
నిలిచినట్టి ప్రజలకు వరములు యిచ్చినాడురా
వేడూకతో కోడి పల్లెకు వచ్చి నాడురా

!! పంచాముఖములు !!



15....!! బసాజంగము !!

బసా జంగము యోగరూపై
వన్నెలా పులి చర్మము
రూపునా రుద్రాక్ష పేరలు
పంచముఖముల కప్పెర

చేత శూలము దవళ శంఖులు
చెలువునా ఆమిరిండు జంగము
నిన్ను పాడి సేవ చేతురు
మున్నూటారువది వీరులు

కొల్వ బోధము రారె శంకరి
కోలనా వరమిచ్చును
యన్నంగా భూమండలంబున
యలచి యున్నా ద జాతి నాగులు
అందముగ అమరిండు జంగము
కాల్లెందులు వీర కాశి
కప్పేరా పెద వీరుడు

ఘాత చేసుక మేక పోతును
రూడిగా సాధించును
మల్లయ్య భూమండలంబున
మల్లయ్యా మలి దేవుడు
!! కొల్వ బోధము !!

నిండు చంద్రపు కాయ పుట్టము
అందముగ శ్రీదేవికీ
పన్నుగా పవ్వళివమ్మా
పరమ పార్వతీ చౌడమ్మ
ఉదయమూర్తి వెంకటాపుర
సుమూరిని గొలుతురూ
!! కొల్వ బోధము !!

16...!! దండ మిదిగో చౌడమ్మ !!

దండ మిదిగో చౌడమ్మ నీకు
దానమూల సంహ్మారీ
ధరణిలో ప్రఖ్యాతికెక్కిన
దండి గురుగుంట్ల చౌడమ్మ

పంతమాడిన రాక్షేసులు
పట్టి చంపిన వీర చౌడమ్మ
కొంత కాలము కాశీ లోపల
కోరి పూజలు గొంటివి

సంతోషంబున విప్రవరులకు
సాక్షి పలికిన వీర చౌడమ్మ
సమ్మ తీగ తొగట వీరుల
సంతరించిన చౌడమ్మా

!! దండ మిదిగో చౌడమ్మ !!

ముత్యములు చౌకట్లు సామ్ములు
ముద్దురావి రేకు లమిరెను
శిద్దులు కొలువున మంచి
శృంగి నాదము చేయగా

ఒద్దికతో తొగట వీరులు
వనర మిము సేవింపగా
పద్దు గెలిచిన మహాలక్ష్మి
పరమ కళ్యాణి చౌడమ్మ

!! దండ మిదిగో చౌడమ్మ !!

పెక్కు రాక్షసులను జంపి
పెరిగితివి భూమండలంబున
దిక్కు నీవని నమ్మినాము
నిక్కమయిన చౌడమ్మ

మక్కువతో మా కోర్కెలిప్పుడు
మరువకా కృపజూడవమ్మా
మొన్ననత గురుగుంట్ల వెలసిన
మహాశక్తివి నీవమ్మా

!! దండ మిదిగో చౌడమ్మ !!

17...!! గంటలు మూగలు !!

గంటలు మూగలు కాలి పెండెములు
ఘనమైన పరమేశ్వరికి
వేళ్ళ మెట్టెలు వెలయ గజ్జెలు
వేడుకతో జగదాంబకును

తాండవము శివ తాండవమో
తాండవమాడెడు తప్పక తొగట
ప్రజలు నేలిన బ్రహ్మ శ్యాలీకి

పంచ వన్నెలా పట్టు పుటంబులు
బాగుగ చిలకల రవిక మెరె
భరత శాస్త్రములు పరంజ్యోతికిని
పరి పరి తాళా గతులెగయా

!! తాండవము !!

పసిడి గాజులు బంగరు కడియాలు
పచ్చలు పేరలు బండ సరంబులు
సొక్కపు కమ్మలు సందిట దండలు
సకలా భరణాలు అమిరెను చౌడమకు

!! తాండవము !!

సిద్ధులు గొలువగ శృంగి నాదమ
యలియక మునులు వీనులతో
నాదం తోడుతు గీతం బాడుచు
భూత రాజు భూతేసు బిడ్డకు

!! తాండవము !!

మూడు లోకములు ఆదిమూర్తివై
మూల శ్యాంభవీ నీవమ్మా
అభయమిస్తివో గుఱ్రము సరువయ్య
ఆదిమూర్తి యిటు కేలా చౌడమ్మా

!! తాండవము !!



18.....!! వీభూది రుద్రాక్షి !!

విభూధి రుద్రాక్షి వీరాధి వీరునకు
విల జడలు సిరు నందు అమిరినేమో
వన్నెలా పులితోలు వంపైన కప్పెర
జగములో దుర్వాస మలిదేవుడమ్మా

గంగ ధరించిన కారుణ్యమూర్తి
జంగమ లింగమొ స్వామి మలిదేవ

డాకాలి పెండెము మోకాట గజ్జెల
సాటిలేని కాశి మొశినాడు
త్రిశూల ఢమరకము త్రిపుర సంహ్మారునకు
త్రిలోక రక్షకుడు మలిదేవుడమ్మా

!! గంగ !!

చాత దండ కోలు చంగాయ పచ్చడము
చలరేగి దేవతలు శిరను చేయ
సుగముతో గుర్రాము సరవయ్యా మదిలోన
జగములో దుర్వాస మలిదేవుడమ్మా

!! గంగ ధరియించిన కారుణ్య మూర్తి !!

19..... !! నారదాదుల పాట !!

నారదాదుల వీననయము తో మ్రోవంగ
నంది మద్దెల వాంచనాడ ఓంకారమున
అందముగ శంభుడు ఆ శంకు నాదించె వేణునాదము విష్ణు లెలయ
భూరింపంగ బ్రహ్మతాలము బట్టి పరి పరి గతులా

ఆనందమో చౌడుకు ఆనందమో
దానవుల చెండాడి మాడిన చౌడుకు

ఆది పతి నాయకులు ఆనాటి నాతులు
సిద్ధపతి నాయకులు నౌనార శిద్దులు
నయముతో శృంగి నాదంబు బట్టి
జయముతో చౌడమ్మ త్రిపురాలు గెలిచే

!! ఆనందమో !!

కాశి గంగా మొదలు కావేరి వుదకములు
తెచ్చి జలకము చేయ దేవకన్యకలు
సుగముతో గుర్రాము సరవయ్య మదిలోన
వెతుకురు చౌడమ్మకు మేలు పూజలు

!! ఆనందమో చౌడుకు ఆనందమో !!

20...!!పలుకున అమృతము !!

పలుకున అమృతములు లుకగనాతో
పలుకే నివు పలికిన పలుకూ
తొలకరి మెరుపై తొయజాక్షి రావే
ఓ దేవి చౌడమ తల్లి చౌడమా

జలకము లాడుచూ బాగేటికి రావో
ఓ దేవి చౌడమ తల్లి చౌడమా
వలపముతో నీవు చీర గట్టుకోవో
ఓ దేవి చౌడమ తల్లి చౌడమా

తిలకము మోమున దిద్దుట నిలుపు
తలకు మించు వజ్రాలు కమ్మలు
తగదరియించ వే ఓ చౌడు
నీవు సంతరించదే ఓ చౌడు

కవి జనములు నిను కోబలియని పొగడ
మా పాలు దానవే చౌడమ్మ
మము పాలనశేయవే చౌడమ్మ

సంతోషంబున సకలా భరణాలు
యంతో వేడుకతో నలరీ
వింతైన విరజాజులు మెడ చుట్టూ
ఓ దేవీ చౌడమ తల్లి చౌడమ

కాంతి కల్గి కరమున ఖడ్గము పట్టు
ఓ దేవీ చౌడమ తల్లి చౌడమ
శాంతముతో శరనులకు బిక్షము పెట్టు
ఓ దేవీ చౌడమ తల్లి చౌడమ

పంతముతో పగవారి తలలు గొట్టు
జంతు జాలములు జలనిధి నీవై
సంతరించవే ఓ చౌడు
నీవు తగవరియించవే ఓ చౌడు

!! కవి జన !!

భద్ర శాయదములతో శంకరి
బాగుగా నీ రూపముతోనా
అధ్వయా పరమానందములో జిక్కు
ఓ దేవీ చౌడమ తల్లీ చౌడమ

తద్యశరామృత తాల్మి మాకు దక్కు
అర్ధలించినా అలుగులు సేవలు
ప్రార్ధన సేసేరు ఓ చౌడు

!! కవి జన !!

అర్ధ రాతిరి ప్రొద్దున శాంభవి
పెద్ద జ్యోతి పెంపున కదిలె
దిద్దియమేయని దివి గీతంబాడ
ఓ దేవీ చౌడమ తల్లీ చౌడమ

ఒద్దికతో తొగటవీరులు కొనియాడ
ఓ దేవీ చౌడమ తల్లీ చౌడమ
మధ్యరి జనులా మరి కండలు చెక్కు
గద్దరి నాపై శూన్యంగలవో
యిద్దరి ద్రుంచవో ఓ చౌడు

!! కవి జన !!

నిరుపాది కమి మునెర నమ్మి తియని
ముని తొగముని వరమాడి గెధమూ
ఆవక మున్నూటారువది యల పుత్రులు
దేవీ చౌడమ తల్లీ చౌడమ

హరిహరు లెరుగురు అందరూ నాలీల
ఓ దేవీ చౌడమ తల్లీ చౌడమ
తరతరమున మాయింటను యీవేళ
శరణు శరణు గురుగుంట్ల పురములో
శిరులతో వెలసిన శ్రీ చౌడు

!! కవి జన !!

21...!! ఓయమ్మా రమ్మ అనుచు !!

ఓయామ్మా రమ్మా అనుచూ
నిన్నోరాడించి పిలిచితే
మాయమ్మా నీవు గురగుంట్ల
మార్గమెప్పుడు వస్తావో

మాకు వైరులైన వార్ని
మర్ధించా నువు బోతివో
ఆకోని ఆర్తుల వేడిన
అభయ మియ్యా బోతివో

సాకారముగ సాధుజనుల
సంతరించ బోతివో
నీకు పూజలు చేయు వారలు
మీరలేక పోతివో

!! ఓయమ్మా రమ్మ అనుచు !!

కట్టుబోతు శూన్యగల్లా
కదశి దృంచబోతివో
నట్టడివిలో జీవాసుతుల
ఆదారించ బోతివో

బట్లు బిరుదు లెల్లా పొగడ
భక్తి మెచ్చ బోతివో
మట్టు తెలిసి లోకాములకు
నీ మహిమ తెలుప బోతివో

!! ఓయమ్మా రమ్మ అనుచు !!

మల్లెపూల పాన్పుపైన
మరచి నిద్ర బోతివో
తల్లీ తొగట వీరుల వెంబడి
తోడు నీడై బోతివో

ముల్లు గుట్ట సందు లేక
మూర్చ దెల్చ బోతివో
చల్లానీ గురుగుంట్ల చౌడమ్మ
నన్నేల మన్నించవే

!! ఓయమ్మా రమ్మ అనుచు !!



22...!! వింటివో లేదమ్మా !!

వింటివో లేదమ్మా నామన
యిలలో న నీభక్తులా
కంటివో లేదమ్మా రమ్మా
ముంటిమడుగు చౌడమ్మా

శత్రులాచే జక్కి శివుని
పుత్రి నీ కిది ఎందూకు
శత్రు సంహ్మారణకే నీవు
ఉత్పత్తైతివి వసుధాలో

ధాత్రిలోని కన్న విష్ణు
దక్కమూర్తి మహిమలూ
మిత్రు పోషణా కరుణ
మాత్రా యేమి వేళలో

!! వింటివో లేదమ్మా !!

పట్టు పుట్ట మమరగట్టి
ప్రబలకోటి సూర్యులా
అట్టి వెలుగు ఆభరాణాలు
పుట్టి నాల్గు దిక్కులా

పట్టే భద్రే శాయుధములతో
పొట్ట పగులా దృష్టులా
కొట్ట శరణులా చే
పట్టు కొమ్మా పట్టులా

!! వింటివో లేదమ్మా !!

జంటగ నన్నేలుకోవే
నీ బంటు బంటు నయ్యేను
యంట రావోయమ్మా వరములు
వంటిగా మాకియ్యవే

జంటగా మము తొగటవారికి
యింట వరములియ్యావే
ముంటిమడుగు చౌడు నిన్నూ
కంటినే పోనివ్వాను.

!! వింటివో లేదమ్మా !!



23...!! కోమలాంగిని !!

కోమలాంగిని చూడరమ్మా
యేమో చోద్యమైనాది
ప్రేమతో మా పెదాకోట్ల
చౌడమ కొలువై యున్నాదీ

పంచాముఖముల పారం జ్యోతి
ప్రాపో దాపై వున్నాదీ
అంచితముగ ఆభరణాలు
సామ్మే దరియించిన్నాదీ

యెంచి చూడగ లోకాములకు
ఏకా రూపమైనాదీ
యించుగ తన మాయలన్నీ
విష్ణు నెరుగ మన్నాదీ

!! కోమలాంగిని !!

బంగారపు మేడ మీద
బాగుగ కూర్చున్నదీ
సంగీతాది వేదమూలు
చంకానే దాల్చిన్నాదీ

రంగైనా నవ నేత్రాములతో
రమని గొలుపుచున్నాది
పొంగుచు నొక సోముని పోలిక
పోలిక తానై వున్నాది

!! కోమలాంగిని !!

అరుదుగా శరనూల బ్రోచే
బిరుదు తనది అన్నాదీ
యెరుక కలిగిన వారి కెల్లా
శిరులిచ్చు మన కన్నాదీ

హరుణి పుత్రీ ధరణి లోనా
అఖిల రూప మైనదీ
బిరుదు గల్లా పెదాకోట్ల
పురము చౌడమ నన్నాదీ

!! కోమలాంగిని !!



24..!! సందూలేక వెలుగుతుంది !!

సందూలేక వెలుగుతుందీ
నందవరము చౌడమ్మా
వందానాము లాచరించి
వస్తామావో చిత్తాము

ఆనంద మాడుతోంది
అఖిల జీవు లందేనూ
గ్రాణ దీకులందు బుద్ధీ
తానై తాను వుండునూ

మానుగ జగమూల బయట
మగువ నిలిచి వుండునూ
ప్రాణాలన్నిటికీ ముందూ
ప్రణువ మైయ్యి వుండును

!! సందూలేక వెలుగుతుంది !!

భాను మూడు మూర్తులా సరి
ప్రనువమైయ్యి వుండను
భువన భువ నంత్రములు తనదు
మేను చాలై వుండునూ

మానుగ జగమూల బైట
మగువ నిలిచి వుండునూ
లోనూగా ఒకసారి తానై
లోకా సాక్షి వుండునూ

!! సందూలేక వెలుగుతుంది !!

పెక్కువేదామూలు తనదు
ప్రక్కనే దాచిండునూ
అక్కరాతో విప్రులడిగిన
అట్టి వరములిచ్చును

గ్రక్కునా శ్రీ మద్దిలేటి
గను నీ తోడ బుట్టేనూ
చక్కని మా నందవరము
చౌడమ మహిమిట్లుండునూ

!! సందూలేక వెలుగుతుంది !!

25...!! కట్టడి తోడుత !!

కట్టడి తోడుత కరమున కపాల
బిక్షములడిగిన దీరుడవు
నిశ్చలుడగు నిర్వాణున కొక బిక్ష
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

కైలాస కరకంఠుని కొక భిక్ష
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య
జదీశ్వరుడుగ శంభునికొక భిక్ష
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

బ్రహ్మను గూర్చిన బాహునకు ఒక బిక్ష
అతీత భిక్షములడిగిన జంగము
లింగ మవుదవుర మల్లయ్య

అవునో జగముల ప్రజలందరు కొల్వ
మా పాలి వాడవురా మల్లయ్య
మము పాలన శేయర మల్లయ్య

నిజముగ జగములు నిలిపిన గనుడవు
ఘనమైన గంభీర్యముతో
వస్తివి రాతిరి జామున కొక భిక్ష
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

వేడుక చేరితి కడు రాతిరి పొద్దు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య
కోరి నవ్వుచు తెల్ల వారి పొద్దు
యీ రీతిగ నువు కాశీలో చేరి
వీరుడవుదువురా మల్లయ్య

!! అవునో జగముల !!

పురమున నిలపిన భూతీసుడవో
పుణ్య డవుదువురా మల్లయ్యా
భూమి వున్న భూతాలకు వాకట్టు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

జగదీశ్వర దైవాలకు తలకట్టు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య
మంత్ర మహిమల మర్మల వాకట్టు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

కట్టు శూన్యముల కట్టుల కొక పెట్టు
పగ గల వారికి గండు డవుదువుర
పాతక హరుడవు మల్లయ్య

!! అవునో జగముల !!

ఈశుడవో జగదీశుడవో మహేశుడవో సర్వేశుడవో
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

పెట్టితివౌరా వీభూతి బొట్టు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య
కప్పితివౌరా పులిచర్మము కప్పు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

పట్టితి వౌరా త్రిశూలము పట్టు
కొట్టి అసురుల గుట్టలు వేసి
దిట్ట డౌదువురా మల్లయ్య

!! అవునో జగముల !!

లోకములో కడు ఉత్తమ పురుషుడ
లోపల వెలుపల నిను గొల్వ
భక్తుల కెల్ల పరదైవము నీవు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య

చిత్తము నిలిపితే శివలోకము నీవు
నా స్వామి మల్లయ్య దేవుడు మల్లయ్య
సత్తుగ నమ్మితే సాహిత్యము నీవు
సకల సంపదలు సరవయ్యాకు
నీవు సమ్మత లిస్తివి మల్లయ్య.

!! అవునో జగముల !!

26...!! కంటిని కంటిని !!

కంటిని కంటిని కలల జ్యోతిని
కలయుగ కనుగొంటి
మంటికి మింటికి రెంటికి నడుమ
మంట లెలుగ గంటి

అతి చొద్యముగ కలల జ్యోతిని
కలయుగ కనుగొంటి
అంబర వీధిన అమరుల చౌడమ
అలరు చుండ గంటి

సారెకు తనలో సణ్మనులందరు
సమ్మతించ గంటి
వేద శా[స్తములు చదువుచు [బాహ్మల
వెదకి చూడగంటి

!! కంటిని కంటిని !!

అరుదుగ భూపతు లే తెంచిరి బహు
హారము లియగంటి
గరిమతో వైశ్యుల దివ్యాంబరములు
కానుక లివగంటి

పని బడి శూద్రుల వేడుకతో కడు
పనులు చేయ గంటి
శరణని తొగట ప్రజలందరు బహు
పనులు చేయగంటి

!! కంటిని కంటిని !!

పసిడి బెత్తముల చాతను కొందరు
బయలు చేయగంటి
చలగుచు శిద్ధులు విరుగడలందున
చేరి గొలువగంటి

పద పద్యంబుల చదువుచు నయమున
బట్లు పొగడ గంటి
అతి వేగముతో అతివకు అభయం
హారతులివ గంటి

!! కంటిని కంటిని !!

సరుగున వీరులు వేషములను బహు
సాధింపగ గంటి
కోటి భూతముల కాహారంబుగ
కోబలి యనుగంటి

అమరులు మెచ్చగ అలుగులు సేవలు
అద్భుతముగా గంటి
పటు తరమైన నారస రంబులు
పాటింపగ గంటి

!! కంటిని కంటిని !!

మల్లెలు మొల్లలు శ్యామంతులు కడు
చల్లు లాడగంటి
అత్తరి కుంకుమ కస్తూరి వసంత
మాడంగను గంటి

శరణని తొగట ప్రజలందరు బహు
సేవ చేయగంటి
శరణు శరణు గురుతిరిగిన
గుర్రము సరవయ్యేను గంటి

!! కంటిని కంటిని !!



27...!! ప్రత్యక్షముగ !!

ప్రత్యక్షముగ ఓ పరమేశ్వరి
సత్య వ్రత చౌడేశ్వరివై
నిత్యము నీ పాదార్థులమైన
మస్తుత చేయుదు మెప్పుడు మాకు

పుణ్యాత్ముని క్రియ వున్నాయని యె
సన్మిత్రుని సత్క్రియ లియ్యావా
తన్మయ జ్యోతై తాత్మాకులచే
అన్య విశ్వముకి ఓన్నమహా

!! ప్రత్యక్షముగ !!

జడినే భంగిధర సుడి బడితినినే
తొడల పైన చేర్చవే తల్లీ
నీ తొడల పైన చేర్చవే తల్లీ
జడియకు మని నివు జడుసు సంగుడవు
జగజ్జనన ముకి ఓన్న మహా

!! ప్రత్యక్షముగ !!

బాలలు నీలలు బడలికతో నీవు
పాలిట బడితినె ప్రభువనుచు
చాలా దయతో పాలించవె తల్లీ
ప్రణవమూర్తి స్తుతి ఓన్న మహా

!! ప్రత్యక్షముగ !!

దూర్మికునయ్యే ధర్మాత్మకుచే
నిర్మల గుణ గురి నిజమునగా
కర్మము పుష్పాకారము గురుగుంట్ల
మ్మార్పణ సత ఓన్న మహా

!! ప్రత్యక్షముగ !!

28...!! శ్రీ కర కారంబు !!

శ్రీ కరకారంబు తోడుత
సిరులు మించిన చౌడమ్మా
భీకరంబుగ ధనుజ మూకల
పీక మనచి వచ్చితివీ బల
వాసనాదులు వినుతి చేయగ
వార్తకెక్కిన చౌడమ్మా
ఖ్యాతిగా ముని గనుల బ్రోచిన
మాతవే చౌడేశ్వరీ, జగన్మాతవే చౌడేశ్వరీ

జంట బాయక ముంటిమడుగున
వుంటి వీర చౌడమ్మా
కంటికిని రెప్ప మరగాచిన
కరుణ మమ్మును గానవే
కంటకుని బర మార్చగల
ముక్కంటి వీర చౌడమ్మా "

!! జంట బాయక !!

మహిమ తోడుత ముగురు మూర్తులు
మాతవని మహిమెంచగా
హిమగిరీశ్వరి పుత్రీ నీవై
నిత్యగా కావేంద్రు నుండగ

అతులితంబుగ గాత పునకన
హరుడు భిక్షములంది తిరుగగ
పాతకము కడ తీరునటు వలె
ప్రజల మమ్మును గానవే

!! జంట బాయక !!

ద్రోపరంబున కృష్ణగాచుట
కోపతాపము లెరుగవా
పాపి జాతి కంసు దృంచుట
పలు చేయువారు యేగువా

ఆగమంబులు వందితా జగ
నాత్మ వే చౌడేశ్వరీ
భగద వంశము రాజుగా గల
భంగిమము చేపట్టవే

!! జంట బాయక !!

తోడు తోడుత పాండ వంశో
ద్ధారులను కడ తేర్చకూ
తోయ జానన దృపద పుత్రివి
తోడల వేడుక తోనయా

మహా సురవర భరతు నేలిన
మహంకాళివి నీవమ్మా
లంకలో గల రాక్షసావలి పొంకమనచిన దేవివీ

!! జంట బాయక !!

అన్ని మాయలు వన్నెకెక్కిన
చిన్న శంకరి నీవమ్మా
పన్నుగా నీ పాద పద్మము
యెన్ని తిని కడు తీర్చుమా

సన్ను తాంగి గుర్రమప్పయ్య
వన్నగా నెల నేలి తివి
మొన్ననత గురుగుంట్ల వెలసిన
మహాశక్తివి నీవమ్మా.

!! జంట బాయక !!

29...!! వేదాము లంద్యాలు !!

వేదాము లంధ్యాలు వేడుకతోన
యాలశంకు బట్టి నాడమ్మా వాడు
భూతిమేనా భూశి పులితోలు చర్మము
పునకాక పేరేసి నాడమ్మా వాడు

చాత దండ పతోలు గాత చేసుకొని
భూమి చేత బట్టి నాడమ్మా వాడు
జాతీగ పెనుబాము లూతజేసుకొని
జడలు ధరించిన వాడమ్మా వాడు

చాలా లోకామూలు చంకా బెట్టుకొని
జగతి భిక్షము లెత్తి నాడమ్మావాడు

!! వేదాము లంద్యాలు !!

చల్లమ్మ దేవీకి చేతిలో పాపోడు
శంబులింగ మిత డేనమ్మా వాడు
కల్లగా కుండా కన్నప్ప గారింట్లో
కరకుట్లు ఆరగించి నాడమ్మా వాడు

!! వేదాము లంద్యాలు !!

కాటిలో వీభూధి నేటూగా బూశి
నాటక మాడిన వాడమ్మా వాడు
పాత కోకలు చుట్టి పైనిండా వుల్కాలు బూడిద బూసిన శివుడమ్మా వాడు

!! వేదాము లంద్యాలు !!

కావించే గుఱ్రాము సరవయ్య మదిలోన
వరమూలు జెప్పిన గనుడమ్మా వాడు
బంగారు గోడుగుల దుర్వాస మలయ్య
శృంగార మూర్తైన శివుడమ్మా వాడు

!! వేదాము లంద్యాలు !!



30...!! చెలియారో చూడరె!!

చెలియారో చూడరె శంబుని మాయలు
యెన్ని వేడుకాలు వాడమ్మా వాడు
బల్లాల రాయుని యుల్లాలు అడిగిన బాలజంగ మీతడౌనమ్మా వాడు

తుంట తనంబూన దూషించిన వాణ్ణి
కంట మూశి జేసి నాడమ్మా వాడు
వెంట భూతామూలు ప్రకలించుట పెక్కు విధమూల ఆడేటి వాడమ్మా వాడు

అడుగు అడుగు బెట్టి అందేయుల మ్రోవంగ
అడ్డాము నడిచేటి వాడమ్మా వాడు
విడనాడి మూగలు తొడబాడి తొక్కిన
తులగ దంతామూల వాడమ్మా వాడు

!! చెలియారో చూడరె !!

చిన్న జడల వాడు శివనీల కంఠుడు
కిన్నెర బట్టిన వాడమ్మా వాడు
పెద్ద పాములన్నీ పెనసి పట్టుకొని
శిరసున జుట్టిన శివుడమ్మా వాడు

!! చెలియారో చూడరె !!

తెల్ల నంది యెక్కి తేజాము తోడుత
కైలాస మేలిన గనుడమ్మా వాడు
కోరిన వారికి కొంతాము లక్ష్మయ్యను
యిచ్చి యేలుకున్న వాడమ్మా వాడు

!! చెలియారో చూడరె !!

చెలియారో తోడుత చెంచు వారికెల్ల
సకల సంపద లిచ్చినాడమ్మా వాడు
బంగారు గొడుగూల దుర్వాస మల్లయ్య శృంగార మూర్తైన శివుడమ్మా వాడు

!! చెలియారో చూడరె !!



31...!! వృగ జగంబులు !!

వృగ జగంబుల కెక్కువైన
ఉగాదీ నే పర్వతాలము
నగరు వెల్లి చౌడు వచ్చెను

నాద ఓంకారములతో
అగరు గంధము మేను గలది
హరీ హరులే చూడగా
ఆనందముతో తొగట ప్రజలకు
అభయ మిచ్చిన చౌడమా

మ్రొక్కి వేడిన వరములియ్యవే
ముఖ్యమైన చౌడమ
అక్కరాతో గురుగుంట్ల
అక్క చౌడమ నీకునే

పశిని పట్టపు చీర గట్టుక
పచ్చలా కడియాలు బెట్టుక
నిచ్చ మల్లెలు పూలు జుట్టిన
నిజా మూరతి చౌడమా

సాచ్చె మహిషాసురుని బలములు
హతముగ చెండాడి నరికిన
అచ్చుగా వుగా వేటకు
అరుని బిడ్డా తరిలెనూ

!! మొక్కి వేడిన వరములియ్యవే !!

భూరిదారలు భేరి మ్రోతలు
దవళ శంఖులు నాదములతో
దండి రాక్షసులను జంపిన
దైత సంహ్మారి చౌడమా

నిండు వేడుకతోన పండుగ
నిత్య వైభోగములతో
అక్కరాతో గురుగుంట్ల
అక్కచౌడమ నీకునే

మొక్కి వేడిన వరములియ్యవే ముఖ్యమయినా చౌడమా
అక్కరాతో గురుగుంట్ల
అక్క చౌడమ నీకునే.

32 ..!! కైలాస పర్వతాలు !!

కైలాస పర్వతాల కదలి వున్నా దేవుడు
నంది వాహన మెక్కినాడు
నాగ కంకణ భూషనంబులు
రూఢిగా రుద్రాక్షి పేరలు

మూడు కన్నుల మదము తోడుత
తోడుగ త్రిశూలమమిరెను
తొడల మీదను పార్వతీ
భూతి పునకల పులి చర్మము

చాతకప్పెర తెరగు చుండగ
జగము లేలే శంభు లింగము
మిగుల వేడుక తోనయా

పట్టపు చౌడమ్మ కొలువుకు
వచ్చే చూడర మల్లయ్య
అక్కరతో గురుగుంట్ల
అక్కచౌడమ నీకునూ

అష్ట దిక్కులు అంది కోనలు
అమర శంఖులు నాదులు
కాలి ఒెక్కేలు జంపు గొడుగులు
టికుల కుంచలు బిరుదు పడిగెలు

పెద్ద బోర్గులు భేరి మ్రోతలు
ప్రనుతి చేయగ పదీకోట్లు
భద్రకాలిత వీరభద్రుడు
ముద్దు గణపతి ముందు నడువగ

నిజామూరతి నీలకంఠయ
మిగుల వేడుక తోనయా

!! పట్టపు చౌడమ్మ కొలువుకు !!

రంభ కిన్నెర వరులు గొలువగ
రాజు కప్పెర మల్లయ్యా
వేక సిద్ధులు బోగవీరులు
అందముగ ఆనంద కాండ్లు

భ్రుంగి భ్రుంగి స్తాండ మాడగ
బిరుదు నాట్యము సందడిల్లగ
సకల జనులకు తండ్రి హరుడై
తల్లి రాగా వీర చౌడమ

యెదురుకొనినే వీర చౌడమ
వేడు కాయని కొల్వు కూటము
మొన్ననతో గురము సరవయ్య
మాతులిచ్చి వెలశనూ పల్లవి

!! పట్టపు చౌడమ్మ !!

33...!! కోలన్న పదము !!

కోలు కోలన కోలె కోలాన కోలె
కోలాన త్రిపురాలు కొల్లాలుగ జేయూ

కరవాలము జము దాండా కత్తీ ఒక చేత
త్రిశూలం ఢమరాంకం త్రిపుర సుందరికీ దేవేంద్ర వజ్రాన దివ్యా చక్రామూనూ
బ్రహ్మాస్త్ర మరుగేంద్ర బహు ఆయుధములు

!! కోలు కోలన కోలె !!

చేపాట్టి సింహ్మము చేరిపై నిలచే
అంతఃపురము చేరి ఆవేళతాను
దండీ దానవ కోటి తల్లాట మండ
మహిసూన్ని డమరీతి మెండుగా నార్చి

!!కోలు కోలన కోలె !!

చండా ముండా దూల కండాలు చీల్చి గుండ్యాలు పేగులు మెండుగ నమిలే
మారుతి హస్త్రాణ మహిషూన్ని దృంచీ
శూలన హస్త్రాణ సూటిగవేసీ

!!కోలు కోలన కోలె !!

చకట వికటాదూల చక్రాణ దరిగె
శార్దూలము ముకి గోడ్లి చాతానూ బట్టి
ఆవేళ ఆదేవి నాలూకా పరచీ
రక్తా బీజుని గోట్టి రక్తాము ద్రావీ

అమరేంద్ర వజ్రాన ఆ వీరసురుని
తల ద్రుంచి దనజూల ధరణిపై నిలచి

!!కోలు కోలన కోలె !!

అప్పుడు జలకాము ఆడే అంభుదిలో
పంచా వన్నెల చీర మించూగ కట్టి
దివి నుండి మ్రోయించి దేవదుందుబులు
ఆడేరి వేడుక అప్సార స్త్రీలు
పాడేరి గంధార్వ పతులూ శ్రీ పతులూ
వేడూక గుర్రాము సరవయ్యా నేలూ

!! కోలు కోలన కోలె !!



34...!! చల్లులాడేరు వేడుక!!

చల్లులాడేరు వేడుక
సమ్మతిగా చౌడమ్మాకునూ
రంగయినా పూవూలుచేత
రమనూలు చలులాడేరు
చన మల్లెలు చలులాడేరు

పన్నీట జలకంబులాడి
పసుపుల మరగ బూశిమేన
పనతల్లో తమ చలారేగి
బాగుగా చలులాడేరు
చన మల్లేలు చలులాడేరు

!! చల్లులాడేరు వేడుక !!

కుంకుమ విభూది మంచి
గురుతైన విరిజాజులతో
భరతా లోకము చలారేగి
బాగుగా చలులాడేరు
సనమల్లెలు చలులాడేరు

!! చల్లులాడేరు వేడుక !!

గంధాము మంచి
గనుమైన చంగల్వలతో
చేడిల్లోతము చెలారేగి
ఘనమూగ చలులాడేరు
చనమల్లెలు చలులాడేరు
!! చల్లులాడేరు వేడుక !!

మల్లేలు మొల్లాలు మంచి
మాళీ గన్నెర జాజులతో
మగువల్లోతము చల్లారేగి
మనసూగా చలులాడేరు
సన మల్లేలు చలులాడేరు
!! చల్లులాడేరు వేడుక !!

బంగారు పల్లెరము నందు
రంగైన పగడము లేదీర్చి
అంగానలు తమ చలారేగి
ఆరతి పాటలు పాడేరూ
!! చల్లులాడేరు వేడుక !!

ధరలో మించిన దివ్యాన్నంబులు
తల్లికి నైవేద్యములూ జేసి
సరవయ లోతము చలారేగి
సారేకు పూజలు కావించి.

!! చల్లులాడేరు వేడుక !!

35...!! తెల్లవారగ !!

తెల్లవారగ వచ్చే చల్లని
తల్లి చౌడమ మేలుకో
యల్ల భక్తులు యుల్లమున
రంజిల్లు చుందువు మేలుకో

తమము అని యెటి గ్నాన తిమిరము
తావు యడలని మేలుకో
గ్నానమున చంద్రుండు పొడిచను
స్వాన భవనము మేలుకో

!!తెల్లవారగ వచ్చే చల్లని !!

చుక్క పొడిచి సువుర్తి దొరకెను
సుర చిరంబుగ మేలుకో
మక్కువతో గురుడ నెడు సూర్యుడు
మహిమ తెలిశను మేలుకో

!!తెల్లవారగ వచ్చే చల్లని !!

జాగ్రతంబుగ సూర్యుడుండును
చేరి పొడచను మేలుకో
శ్రీఘ్రముగ ప్రత్యక్షమయాను
శ్రీ కరంబుగ మేలుకో

!!తెల్లవారగ వచ్చే చల్లని !!

అష్ట బాహులు అష్ట తనయులు
ఆది శక్తి మేలుకో
నిష్టతో త్రిపురాలు గెలిచిన
నీర జాక్షి మేలుకో

!! తెల్లవారగ వచ్చే చల్లని !!

గంగ యమున సరస్వతిలు
పొంగు చుందువు మేలుకో
రంగు వాహన నదులు వుదకము
రమని వచ్చెను మేలుకో

!! తెల్లవారగ వచ్చే చల్లని !!

యోగమున సావీలు తొడగిన
నాగభూషణ మేలుకో
బాగు మీరగ అజుప పుష్పము
బాల చౌడమ మేలుకో

!! తెల్లవారగ వచ్చే చల్లని !!

నిద్ర యని తిలంకబు దీర్చిన
నీరజాక్షివి మేలుకో
నిద్రకన్యలు చూడవత్తురు
నీరజాక్షివి మేలుకో

!! తెల్లవారగ వచ్చే చల్లని !!

పోడి మీగల దత్తాపురమున
పొంది వుందువు మేలుకో
వేడుకాతో గురము సరవయ్య
వెంట వుందువు మేలుకో

!! తెల్లవారగ వచ్చే చల్లని !!

36...!! తెల్ల వారెను అమ్మ వారికి !!

తెల్లవారెను అమ్మవారికి
దేవి భోగము చేయరో
సంధ్య జపములు దేవబ్రాహ్మలు
విప్ర జపము అందు చుండగ

సతాకోటి కలియ వుదకము
చౌడునీకు మజ్జనంబులు
సతాకోటి భూ మధ్యమందున
చౌడు నిద్దర మేలుకో

!! తెల్ల వారెను అమ్మ వారికి !!

ఎండ బడినే శ్రీ మహాలక్ష్మి
యేక నిద్దుర మేలుకో
జాము జామున రణబ్బేరీ
నాదములు గోషింపగా

గజీ వింతలు పిల్లం గోవులు
అందరు కోలాట వేయగ
నాద పూజలు భేరి మ్రోతలు
నందవరము చౌడమా

ఎండ బడినే శ్రీ మహాలక్ష్మి
యేక నిద్దుర మేలుకో
!! తెల్ల వారెను అమ్మ వారికి !!

వాడవాడన పేరంటాండ్రు
వాడనా త్రిపురాలు గెలువగ
తొగరు వన్నె పుట్టంబు గట్టిన
పేరు ముత్యము సొమ్ములమిరెను

కంచు గుబ్బెలు గండివాట్లు
గ్రమ్మ నా బైరవుడు తిరుగగ
కాపలా కృప జూడవమ్మా
కాంతివీర చౌడమా
!! తెల్ల వారెను అమ్మ వారికి !!

నిండు చెరువుల గట్టు మీద
నిలచి వున్నా దేవతా
గొప్ప చింతా వనము నీడను
అక్క వీర చౌడమా

అలవిగా అసురూల ద్రుంచి
అంతటా త్రిపురాలు గెలువగ
వనమూరతి యల్లనూరు
వనము చౌడమ మేలుకో
!! తెల్ల వారెను అమ్మ వారికి !!

37..!! తెల్ల తెల్లానాయ !!

తెల్ల తెల్లానాయ తేటాయ భువనములు దేవిచౌడేశ్వరీ మేలుకో
బాగుగా చంద్రుండు పరమటా కరిగెను
బాల బ్రహ్మచారి మేలుకో

మేలుకో శక్తి చాముండి చౌడమ్మ జగలోకమాత మేలుకో
ఆ దివ్య నాదాము కాదారమైనట్టి
ఆదిపారం జ్యోతి మేలుకో

కలకాలమున పక్షి గణములో నొందు కామాక్షి చౌడమ్మ మేలుకో
కలువలు ముకులించే తామరలు వికసించు
కలియుగ ఓంకాళి మేలుకో

!! మేలుకో శక్తి చాముండి చౌడమ్మ !!

గురుతైన చీకటి గుహాలు దూరిపోయి
కూర్మి శివుని బాల మేలుకో
ఉదయాద్రగిరి మీద వుదయించే బానుడు
ఉమామహేశ్వరి మేలుకో

!! మేలుకో శక్తి చాముండి చౌడమ్మ !!

కిన్నెర కింపురుషు లేతెంచి పాడంగ
గీర్వాణీ శంకరి మేలుకో
సిద్ధ విద్యాదారులొచ్చి సేవింపగా
శ్రీ మహాలక్ష్మి మేలుకో

!! మేలుకో శక్తి చాముండి చౌడమ్మ !!

వరుసతో సప్తరుషులెల్లను కొలువంగ
ఓంకారి చౌడమ్మ మేలుకో
అష్ట దిక్పాలకులు వచ్చినారు కొల్వ
ఆనందమై చౌడు మేలుకో

!! మేలుకో శక్తి చాముండి చౌడమ్మ !!

బ్రాహ్మనులకు పరబ్రహ్మమైన తల్లి
పనిరాజు శంకరీ మేలుకో
సతతాముగా నిన్ను నమ్మిన వారికి
సౌభాగ్యలక్ష్మి మేలుకో

!! మేలుకో శక్తి చాముండి చౌడమ్మ !!



పాలించు గుర్రము సరవయ్యా నేలిన
భాగ్య ప్రదాయని మేలుకో
దేవతు లెల్లారు పూజలు చేసేరు
దేవ శికామని మేలుకో

!! మేలుకో శక్తి చాముండి చౌడమ్మ !!

రక్షింప గుర్రాము సరవయ్య నేలిన
రమా మంగళ దేవి మేలుకో
నవనాత శిద్దులు ఆడి పాడంగ
నందవరము చౌడు మేలుకో.

!! మేలుకో శక్తి చాముండి చౌడమ్మ !!

38....!! లాలిపాట !!

శ్రీకరంబుగ మాకు సిరుల నీవమ్మా
నీకన్న మాకులెవరు లేరమ్మా లాలీ
లాలి లాలోయమ్మా లాలి మాయమ్మ
లాలి బంగారు బొమ్మ బాల చౌడమ్మ లాలీ
!! లాలి !!

బ్రహ్మదేవుడ నీవు భారతి నీవే
భావింపగా పరబ్రహ్మంబు నీవే, లాలీ
!! లాలి !!

ముక్కోటి దేవతలు మదముతో నీవే
ముఖ్యముగా మాపాలు భ్రమరాంబ నీవే
!! లాలి !!

గ్రహతారతలు నీవే గగనంబు నీవే
కరుణతో మమ్మెల్ల కాపాడు నీవే లాలీ
!! లాలి !!

సతులితంబుగ వేద శాస్త్రములు నీవే
వేద శాస్త్రములందు వెదకంగ నీవే లాలీ
!! లాలి !!

ఆదిశేషుడ నీవు అఖిలంబు నీవే
అవనిలో మాకెల్ల ఆదరవు నీవే లాలీ
!! లాలి !!

ఇంద్రాణి నీవు మాకు యింద్రుడవు
నీవే యెంచి చూడగ మాకు వేడుకయి నీవే
!! లాలి !!

కామధేనువు కల్పవృక్షంబు నీవే
కమనీయ్య అమృత కలశంబు నీవే లాలీ
!! లాలి !!

నవకింతములు నీవు నాణ్యములు నీవే
నాటి నేటికి మాకు నమ్మకము నీవే లాలీ
!! లాలి !!

కలధ్యానములు నీవె కనకంబు నీవే
కలతోన మాయతలు కడతేర్చినీవే లాలీ
!! లాలి !!

మేరు పర్వతము నీవె మేగంబు నీవే
మేగంబులోపల మెరుపు నీవె లాలీ
!! లాలి !!

మని మంత్రములు నీవె మహిమలు
నీవే మరువకను మా తప్పు మన్నింప నీవె లాలీ
|| లాలీ||

యుగధర్మములు నీవె యుగములను
నీవె ఆగని తంబుగ మాకు అన్నియూ నీవే లాలీ
!!లాలీ!!

జయమైన పనులకు జయ కూర్పు
నీవె జయశాలి గుర్రంబు సరవయ్య నీవె లాలీ
!!లాలీ !!

39...!! పూజల్లు పాట !!

పూజల్లు జేశేరు వీరులు
పున్నమ దినమున నీమముతో
గంభీర్యముగల దైవము నీవని
ఘనముగ పున్యల శరణనగా

వేదములందు తిరిగెడు జనులకు
వేడుక మీరగ జలకములు
ఫలతాంబున తీర్చిన తిలకము
పన్నీరు గంధముపై నిండా

బంగరు మొగ్గల పైటున చీర
రంగుగ బంగరు రవిక మెర
శిరు మించిన జగదాంబకు వీరులు
శృంగారము గావించిరిగా

!! పూజల్లు జేశేరు !!

అందెలు మూగలు హస్తకడంబులు
సందిట దండలు సవరించి
గరిమెత గజ్జలు వడ్డానంబును
కదియక నడుమున సంధించి

ముత్యపు పేరలు పచ్చల పతకము
ముద్దుగ ముక్కర అమరించే
పంజుల కమ్మలు పాపిట బొట్టు
పణి భూషణములు మెరియంగ

!! పూజల్లు జేశేరు !!

కాంచన పువ్వులు కల్వ రేకులు
గనుమైన చంగల్వలతో
సన్నని మల్లెలు గన్నెర పువ్వులు
జాజులు మరి విరిజాజులతో

పొన్నలు పొగడలు గుండు మల్లెల
పున్నతముగ శ్యామంతులతో
మించుగ దేవికి పూజాలు చేసిరి
నిచ్చా మల్లెలు దిన పూజ

!! పూజల్లు జేశేరు !!

దండిగ తాంబూలాదులు కనకము
నిండిన వేడుక నీవనగా
ఫలములు చాలా పక్వానంబులు
పావనమూర్తికి నీమముతో

నైవేద్యంబులు చేసిరి వీరులు
సమ్మతి దేవికి నమ్మికతో
తన్ను కొలిచిన వరములు తల్లీ
ఇమ్ముగ నొసగడు ఈశ్వరికీ

!! పూజల్లు జేశేరు !!

మున్నూటరువది వీరలు కొలువగ
ముందర శిద్ధులు వేడుకతో
అష్టాదశ వర్ణంబులు వారులు
అందరూ వీరులు కొనియాడ

కష్టమునకు కడ తేర్చుటకాదే
కామిత ఫలములు చేకొనగా
చేకొని గుర్రము సరవయ నేలిన
శంభుని పుత్రువి నీవమ్మా

!!పూజల్లు జేశేరు !!



40...!! యాల్లల్లు నిద్దారికో!!

యాలల్లు నిద్ధారికో తల్లి వేయిశూరులు-- పాడేరు
చిచ్చెల్లు వియ్యాలో తల్లీ నిన్నందరుపేరు

చిర చాప మీద తల్లీ శిరులు తొలకగాను
సొరవి రాక్షసులను తల్లీ కొట్టి గెలిచినావు

!! యాల్లల్లు నిద్దారికో !!

సురులు దేవతూలు మన చౌడమను పాడేరు
పాడు వారికెల్ల తల్లీకి పాదసేవకులూ

!! యాల్లల్లు నిద్దారికో !!

బాగుగా జులుచున్నను తల్లి పాలించు యేలితివి
పరగ మా నందవరము తల్లీ పవ్వళించితిమమ్మా

!! యాల్లల్లు నిద్దారకో !!

41..!! సువ్వి శ్రీ పదము !!

సువ్వి శ్రీ శంభుపుత్రి సువ్వి శ్రీ శుభగాత్రి
సువ్వి శ్రీ సుచారిత్రి సువ్వి లాలి

మద గజేంద్రయాన నీవు సదయ హృదయ మమ్మ బ్రోవు
కదనమందు వినుతి కెక్కిన కలికిమూర్తి

!! సువ్వి శ్రీ !!

వసుధ సురుల కొరకు నీవు వనర కాశి విడిచి వెడలి
రసగలందు మెచ్చ నందవరము కొస్తివి

!! సువ్వి శ్రీ !!

వచ్చి నిలచియున్న నీవు యిచ్చ వలదు చక్రవర్తి
యెచ్చు వేడు కలర కరము లెత్తి మ్రొక్కెను

.

!! సువ్వి శ్రీ !!

కంటి నీ పాదములను వింటినీ చరితమంత
జంట తగిలి వున్న పాపమంత భాశను

|| సువ్వి శ్రీ !!

ధరణి నేను వల్లనమ్మ ధరావరుని సొమ్ముగాని
ధర్మ మిదియ నాకు చూడ ధరణి విడిచిరా

|| సువి్వ శ్రీ !!

భువిని పుష్పాండజముని పుత్రులాకు వరములిచ్చి
రసగులందు మెచ్చ నందవరము కొస్తివి

|| సువి్వ శ్రీ !!

అవని యందు విప్రులాకు అధిక మోద ములరనిచ్చి
పురము నందు నీవు పూజలందు చుంటివి
నందవరము నందు పూజలందు కొంటివీ

|| సువి్వ శ్రీ !!



42...!! సంతోషంబున పదము !!

సంతోషంబున సదాశివుడని
సకల దేవతలు కొలువగా
ఘనత మించిన కైలాస
పర్వతాల మీదను

చలగి భృంగి స్తొండ మాడగ
శరణు ప్రనుతులు సేవ చేయగ
పుణ్య పురుషులు పూలు తెచ్చి
పురాహరునకు పూజ చేయగ

మలియ జాక్షి దేవ కన్యలు
దేవ పారి జాతము
ఆదిదేవుని చేతికిచ్చి
హస్తములు ముకులించెను

గాన లోలుడు గంగా గౌరమ
గారవంబున చూసుకా
యవరి కింకా యిత్తు నామది
యేరు పరచిన పుష్పము

యంతలింతలు సవితి పోరులు
ఏమి చేయ వచ్చును
మరులు జంగము దూర్వాస
మల్లయ్య వైభోగమూ
ధవళ హరునకు సతులు ఇద్దరు
తరుని ముచ్చట వినరయ్యా

మేలు కలిగిన వారికిత్తును
మేలు సొమ్ములు భూషణంబులు
హరుని జడలో గంగసైజా
అందుకొమ్మని పుష్పమూ

అంతలోనే గౌరమ్మా
అతివ గంగా దుడుకు తేలనే
చెల్లదీ పుష్పము నీకు
చేతులేలా చాపెవూ

చెల్లదమ్మా మాట యేమొ
చెప్పు నీవే అక్కనేడు
వల్లభుడు మా తండ్రి అవుట
వార్తలేమో యెరుగవా

నీకు తెలుసు దానికింత
నీకు పంతము లేలనే
మాతోసారి దానవ గంగ
మంచి బ్రహ్మణ వారమూ

!! యంతలింతల సవతి పోరు !!

బాగుగా వేదాలు చదివిన
బ్రహ్మ ఋషులకు మొదలుగ
గంగా స్నానము చేయకుండిన
కర్మములు యడ బాయవూ

ఎంత చెప్పు కుంటివే గంగా
యేనుగాతో దోమ సాటిగ
పాము పెరగిన గరుట మంతుడు
పారదోలిన చందమాయను

గాయకంబులు మానవక్క
గరుడ సామెత చేయకు
ఇద్ధరికీ శిరసు మీదను
యిప్పుడే నేనుండగ

ఘోర సింహ్మము పెద్ధ పులులు
కొమ్మ నీడనె వుండగా
కోప మేలనే మర్రి కొమ్మ
కోతి వుండిన చందమూ

!! యంతలింతల సవతి పోరు !!

కోటి యంటె కొదవ కాదు
కొంచమాని చూడ వక్క
కోతి లంకా కాల్చినప్పుడు
నీకు నీవే యెరుగవా

నన్ను మీరిన వారు యెక్కడ
నాలుగూ యుగములా లేరు
పడచు దానవు గంగా నీవు
పడచు చుద్దులు చేయకు

యింత రట్టడి గంగ శివుడు
యింటికేలా వచ్చెను
ఆది కాలం నాడు గంగా
హరునకే మోహంబు చేతను

ముంటి మీద తపసు వుంటివి
ముద్దు శంభుని కొరకునూ

!! యంతలింతల సవతి పోరు !!

జప తపంబులు ధర్మ సంగులు
వేదములు చదువంగనూ
జన్మ పాప మనీ చెప్పెద
శాస్త్రములు నీ వెరుగవా

యొక్కువాని చెప్పుకుంటివి
అఖిల లోకము లెరుగవా
మహాతల్లి చేతి భిక్షము
బహుని పాపము బాశనూ

యంత చెప్పుకుంటివే గంగా
యేమిటికి వట్టి వాదము
ఒకరు కిద్దరు వచ్చినాము
వాదములు మనకేలను

ఆదికాలము నాడు గంగా
హరునకే మోహంబు చేతను
నోము రాని నోము నోమితి
స్వామి ఒక్కడు యెరుగును

!! యంతలింతల సవతి పోరు !!

అక్కనీ విభుడున్న జూచి
మనసు నాకు నిలువ దాయను
వచ్చి పునకన పేండ్లు జూచి
పైన పులి చర్మంబు జూచి

మాటి మాటికి సాటి వారిలో
మమ్ము నేరము లెంచకూ
మచ్చరంబులు వలదు గంగా
మాటలేమి మాటలు

మంచి తనయులు యెరుగ వక్క
మమ్ము జూచితే ఓర్వ లేవు
భూతి బూశిన శివుని మహిమలు
భూమి ప్రజలకు తెలుసునూ

!! యంతలింతల సవతి పోరు !!

నీకు నీవై చెప్పుకుంటిని
నీతి ఎరుగవు అక్కనీవు
జగము లెల్లను నిండి పారిన
జలది గంగా కానవు

వెనుక వచ్చిన దానికింత
హెచ్చు పంతము లేలను
చక్కనీ దానవు గంగా
సవతి యేలా అయితివి

న్యాయమంటే కాదందురు
నాగభూషణ మెచ్చును
నీవు చెప్పిన కొలువు చాయను
నీకు చెల్లెలు గానటే

గంగ గౌరమ యేక మాయను
కరా కంఠుడు నవ్వేనూ
గౌరుమెచ్చి పుష్పములూ
గంగ చేతికి యిచ్చనూ

అనా వలసి అంటిగానీ
అక్క నీవే పెద్దదానవు
యప్పటికి పుష్పమూలు
వేడ్కతో దరి యించుకో

చల్లనీ కల్లూరు చౌడమ
తండ్రి దూర్వస మలయ్యా
మతిలోన గురము సరవయ్యా
మాతులిచ్చి వెలశెనూ.

!! యంతలింతల సవతి పోరు !!

43....!! మేలుకొలుపు పాట !!

తెల్ల తెల్లనాయ తేటయ భువనములు
దేవి చౌడేశ్వరి మేలుకో
బాగుగా చంద్రుడు పరమట కరిగేను
బాల బ్రహ్మచారి మేలుకో

మేలుకో శక్తి చాముండి చౌడమ్మ
జగలోకమాతా మేలుకో
ఆ దివ్య నాదము కాదరమైనట్టి
ఆది పరంజ్యోతి మేలుకో

కలకాలమున పక్షి గనుముల చనుదెంచి
కామాక్షి చౌడమ్మ మేలుకో
కలువలు ముకులించే తామరలు వికసించే
కలియుగ ఓంకారి మేలుకో

!! మేలుకో శక్తి !!

గురుతైన చీకటి గుహలు దూరిపోయే
కూర్మి శివుని బాల మేలుకో
ఉదయాద్రిగిరి మీద ఉదయించే భానుడు ఉమామహేశ్వరీ మేలుకో

!! మేలుకో శక్తి !!

కిన్నెర కింపు రుషలేతెంచి పాడంగ
గిర్వాణి శంకరీ మేలుకో
సిద్ధ విద్యాధరులొచ్చి సేవింపంగ
శ్రీ మహా లక్ష్మి మేలుకో

!! మేలుకో శక్తి !!

వరుసతో సప్త ఋషులెల్ల కొలువంగ
ఓంకారి చౌడమ్మ మేలుకో
అష్ట దిక్పాలకులొచ్చినారు కొల్వ
ఆనందమై చౌడు మేలుకో

!! మేలుకో శక్తి !!

బ్రాహ్మణులకు పరబ్రహ్మమైనా తల్లి
ఫణిరాజు శంకరీ మేలుకో
సతతాముగా నిన్ను నమ్మన వారికి
సౌభాగ్యలక్ష్మి మేలుకో
!! మేలుకో శక్తి !!

పాలించు గుర్రాము సరువయ్య నేలిన
భాగ్య ప్రధాయిని మేలుకో
దేవత లెల్లారు పూజలు చేసేరు
దైవ శిఖామణి మేలుకో
!! మేలుకో శక్తి !!

రక్షించు గుర్రాము సరువయ్య నేలిన
రమా మంగళదేవి మేలుకో
నవనాథ సిద్ధులు ఆడిపాడంగ
నందవరము చౌడమ్మ మేలుకో
!! మేలుకో శక్తి !!

44...!! ఎండ బడెనే శివాలక్ష్మి పాట !!

తెల్లవారెను అమ్మవారుకు దేవి
యుగ్రముగ చేయగా
సంధ్య జపములు వేద బ్రాహ్మణులు
విప్రులే జల కంబలు
సదాకో భూమండలంబున
చౌడు నిద్దుర మేలుకో

ఎండ బడనే శివాలక్ష్మి
యాల నిద్దుర మేలుకో
సంకురాత్రి పుణ్యకాలము
చౌడు నిద్దుర మేలుకో

జాముజాముున రణభేరులు
నాదములు మ్రోవంగను
పిల్లం గ్రోవులు పిండంబిల్లులు
యింతులే కోలాటలూ

నాడు పూజలు చేసి మ్రొతలు
నందవరము చౌడుకు
!! ఎండ బడనే శివాలక్ష్మి !!

వాడవాడన పేరంటాండ్లు
వాడనా త్రిపురాలు చూడక
తొగరు వన్నెపాట్లంబు గట్టి
తోరముత్యపు సొమ్ములా

కంచు గుబ్బెలు గుండెటట్లు
గ్రమ్మనా పైరులూ తిరుగగా
వీరులనూ కృప చూడవమ్మొ
వీర చౌడమ మేలుకో
!! ఎండ బడనే శివాలక్ష్మి !!

నిండు చెరువు గట్టు మీద
నెలవైనా దేవతావు
ఒప్పు చింతల వనము నీడను
అక్కవీరా చౌడమ

అలవిగా అసూరూలు జంపి
అందునా త్రిపురాలు చూడక
వన వనూర్వతి యెల్లనూరు
వార్త కెక్కిన చౌడమ
ప్రఖ్యాతికెక్కిన చౌడమ
!! ఎండ బడనే శివాలక్ష్మి !!

45.....!! ఆ వన్నెపూలు పాట !!

ఆ వన్నెపూలు ఈ వన్నెపూలు
అన్ని వన్నెల పూలు నీకమరెనమ్మా ""

దండము పెట్టేటి దాసుని పూలు
గండములు గాసేటి గన్నేర పూలు
నిండినే జగమెల్ల నిత్య మల్లెల పూలు

చెండినే అసురాలు చెండు మల్లెల పూలు
తలచిన వారికి తామర పూలు
గెలిచిన వారికి గేదరీ పూలు
!! ఆ వన్నెపూలు !!

కలశమై జన్మించే కాకరపూలు
పంచముఖములతోన పల్లేరి పూలు
కష్టాలు కడతేర్చు కనకాంబరాలు
ఎంచనలవీకాదు కాంచనాపూలు
!! ఆ వన్నెపూలు !!

కాంతులై విరిసేటి కుంకుమాపూలు
కలకాలముండునే కలువరేకుల పూలు
చింతలు పోగొట్టే చింతామణి పూలు చిరకాలముండునే మా
వూరిపూలు
!! ఆ వన్నెపూలు !!

దానవుల దండించు మాదేవి పూలు
ధరణిలో వెలసిన ఈ జ్యోతి పూలు
సుస్థిరముగా వుంచు సుగంధపూలు
సంపన్నులును చేయు సంపంగి పూలు

!! ఆ వన్నెపూలు !!

గండాలు తొలగించు గుండు మల్లెలపూలు
గగనంబు వెలసెనే తారక పూలు
వీరులను గెలిపించు విరజాజిపూలు
సరిలేని నందవరము చౌడమ్మ పూలు

!! ఆ వన్నెపూలు !!

మేఘంబు లోపల మెరుపులా పూలు
అవనిపై కురిసెను చినుకంటి పూలు
చిన్నారి పాపలా చిరునవ్వు పూలు
జగమేలు చౌడమ్మ దీవించే పూలు

విన్నవారికెల్ల అభినందమాలలు
చౌడమ్మ చూపించే అభయ హస్తములు

!! ఆ వన్నెపూలు !!

47.....!! గజ చర్మము పాట !!

గజ చర్మముపై గప్పి నాడురా- ఓహొహొహొ
బ్రహ్మను గొట్టి కపాలమే బట్టినాడురా

నిజముగ జగములు తిరిగినాడురా ఓహొహొహొ
మహానుభావుడు అజాతి బిక్షములడిగినాడురా

ఇతడే మా పాలిట దేవుడు - ఓహొహొహొ
మా కోడిపల్లె నెలకొన్న మల్లయ్య దేవుడు

నల్లని జడలో పాయని సతిగలిగి - ఓహొహొహొ
భల్లాన భూపతి యిల్లాలు తానడిగినాడురా

చెల్లమ దేవికి భావముతా తెలిసి - ఓహొహొహొ
మహానుభావుడు చేతిలో బాలుడైన వాడురా

బలితనయుని మది నిలిచినాడురా- ఓహొహొహొ
బహుకాలమెల్ల బంటై వాకిట నిలిచినాడురా

భక్తులపాలిట దైవంబాయరా - ఓహొహొహొ
మహానుభావుడు పాపములన్నీ ద్రుంచినాడురా

!! ఇతడే మా పాలిట !!

సకలముత్తానై నిలచినాడురా -ఓహొహొహా
సరిలేని మనిషి నందుని మదిలో నిలిచి నాడురా

గతి నీవేయని అను దినములు గొలువా-ఓహొహొహా
మహానుభావుడు అనేక సంపదలిచ్చినాడురా

!! ఇతడే మా పాలిట !!

అతులిత మహిమలు గల్గువాడురా - ఓహొహొహా
కనరాని పొడుగై ఆది అంతం లేనివాడురా

ఆనందాదులు నెమ్మదిగా యేలువాడురా - ఓహొహొహా
మహానుభావుడు మహిలో సరువయ్య నేలినాడురా

!! ఇతడే మా పాలిట !!

48..!! సౌక్యముగ బంగారు గజ్జెల పాట !!

సౌక్యముగ బంగారు గజ్జెలు - ఓహొహొహా..
మా చౌడమ్మకు సొగసుగా చెంగావి చీరలు
మంచివే కెంపూలు తాపిన- ఓహొహొహూ
మా చౌడమ్మకు మేలైన పచ్చాల పతకములె

నిజమైన నీలమ్మను గొలువండి - ఓహెూహెూ..
మా చౌడమ్మ జగమెల్ల ఆనందమూర్తి
కరములాకు కంకణాలురా -ఓహెూహెూ...
మా చౌడమ్మకు ముఖమందే ముత్యాల పేరులు

మెడనిండా నీలాల దండాలే - ఓహెూహెూ..
మా చౌడమ్మకు మేలైన కమజాల కమ్మలే

!! నిజమైన నీలమ్మ గొలువండి !!

సామవేద గానములురా - ఓహెూహెూ..
మా చౌడమ్మను సకలమైనా మునులు పాడెదరు వేదము నాదములురా - ఓహెూహెూ...
మా చౌడమ్మ మోదముతో కన్న తల్లిరా

!! నిజమైన నీలమ్మ గొలువండి !!

సిద్ధులు భృంగులు నాట్యము - ఓహెూహెూ...
మా చౌడమ్మను కధ తొగటావీర్లు కొలువంగ
వార్తగా గుర్రాము సరువయ్య - ఓహెూహెూ..
మా చౌడమ్మ వరమిచ్చే ధర్మవరము చౌడమ్మ

!! నిజమైన నీలమ్మ గొలువండి !!

49.... !! గురుతు మించిన చౌడమ్మ పాట !!

గురుతు మించిన చౌడు గురుగుంట్ల చౌడమ్మ
కరుణించి బ్రోవవే కారుణ్య మూర్తి

సందిటి కడియాలు నీకమెరెనమ్మా
సన్నజాజులు దండ నీకమెరెనమ్మా
అందెలు మూగలు నీకమెరెనమ్మా
అందముగ హరునకే బిడ్డ ఓయమ్మా

!! గురుతు మించిన చౌడు !!

కుంకుమ కస్తూరి నీకమెరెనమ్మా
కురువూరి దవనమే నీకమెరెనమ్మా
నడిమి వడ్డానంబు నీకమెరెనమ్మా
నాగవరపు గొడుగు నీకమెరెనమ్మా

!! గురుతు మించిన చౌడు !!

పసిడి పట్టపు చీర నీకమెరెనమ్మా
పముజుల కమ్మాలే నీకమెరెనమ్మా
ముగురుమూర్తులు కన్న ముగ్ధ శాంభవి నీవు
కరుణించి బ్రోవువే కారుణ్యమూర్తి

!! గురుతు మించిన చౌడు !!

50....!! వీరశేఖరుని పదము !!

వీర శేఖరుడైన వీర ప్రతాపుడు
యిలలోన కొలుపాకు పాలించగానాడు
పుడమిలో తొగటీర్లు చౌడమను కొలువంగ
కదిలిరే పయనమై గంభీర్యముగను

గొడుగులు సురటీల కొల పడిగలతోన
భూరగల దారలు బేరీలు మ్రోతలు
ధర తల్లంటించగ దవళ శంఖులతోన
తలరిలే కొలుపాకు స్తలమునకు నాడు

చూడ బోదము రారె సుగముతో జనులు
కోరినా వరమిచ్చు కొలిపాకు చౌడమ్మ

బంధురంబుగ చేరి పట్నంబులో నాడు
దేవియగు చౌడమ్మ దేవాలయము కేగి
ఆ వేళ కొందరు అవినీశ కడకేగి
వినవయ్య రాజేంద్ర విన్నపంబులు కలవు

యీశ్వరికి ప్రీతిగా ఈ పురిలో మేము
సరిలేని జాతర సాగించ వస్తిమి
తమ దేవి మంత్రుల తగిన పెద్దల నెల్ల
రమ్మనిన వచ్చిరే రాజు కొలువంత
!!చూడ బోదము రారె !!

ఆచారముగ వీర్లు ఆవిధం బొనరించి
సకల జనులా వేళ సంతోషమున చూడ
రణవీర కప్పెర రాజు వీధిన తల్లి
ఖడ్గములు కాటార్లు గననారసంబులు

దేహ మధ్యంతంబు తెగువతో నాటింప
ఆయంబు చూపమని అట్టి పరివాదులను
భలిరే మెండాడని భట్టు రాజులు పొగడ
సేవ చేసిరి వీర్లు సురులు మెచ్చంగ

!!చూడ బోదము రారె !!

రభసంభుతో వీర్లు రాజు వీధిన రాగ
ఆశ్చర్యపడి జనులందరును గుమిగూడి
కలహమునకై తెంచి కదశి రాజుకు మ్రొక్కి
భూపాల తొగటకుల భూటకంబులు గాని

మాదైవ ఈదేవి మరియెవ్వరికిని లేదు
యేరు పలియిక మేము వీధిలో రానియము
అని పలికినంతలో అందరూ గుమి గూడి
గుడి మీద గూడెనే కోటాను కోట్లు

!!చూడ బోదము రారె !!

రాజేంద్రు డావేల రమ్మని తొగటీర్లు
పగబూని జాంద్రల పంతంబుతో వచ్చి
అద్భుతంబుగ వీధి కడ్డమై వున్నారు
వారితో సరిపోరు వశము గాదని పల్కి

అయితే మరి యే మాయ ఆలస్యమేమిటికి
సెలవియ్యి ఓ రాజ చేరి జాంద్రల నెల్ల
కండించి వేతుమని ఖడ్గముల చేభూని
హరి హరయని వీర్లు ఆశ్చర్య పడిరీ

!!చూడ బోదము రారె !!

వలరాజు తన మంత్రి వీరుల దగ్గర పిలచి
వాది ప్రతి వాదులను వైరంబు సమకూర్చి
యే విధంబుగనైన యీ పోరు మాన్పమని
సెలవిచ్చి కూర్చుండె సింహాసన నర్తుడై

తలపోసి బుదులెల్ల తగిన యత్నము చేసి
ఉక్కు తేజము చేసి ఉడికించి గుండాన
ఎవరైన యీ తేజ మెక్కి నడిపించితే
కొల్లలకు బిరుదులు చెల్లుమనిరంతా

!!చూడ బోదము రారె !!

అలవి కాదని జాంగ్రు లది చూచి భీతిల్లి
తన వెంట ధనమెల్ల తనయ కందరు తెచ్చి
పట్నములు కలిగున్న ధనవంతులో కెల్లా
యలలేని బంగారు యచ్చములుగా జేసి

మేలైన సొమ్ములు మేటి భూపతికిచ్చి
దయ వుంచుమని చెప్పి తగిన వార్తలు చెప్పి
కలలోన ఈ పద్దు కనులెరగ మొన్నటికి
వడిగల్ల పనులకే వాప లేమనిరీ

!!చూడ బోదము రారె !!

రాజాత రాజులు రాజ పాలకు లెల్ల
చెయెత్తి వీరులను చేరి రమ్మని పిలచి
గోరమున ఈ ప్రతిమ కొనరేమి పగవారు
వారి వలె మీరును వాపలేమంటేను

పగవారు మెండని భట్టు పొగడుచు బిరుదు
యీ దేవి చౌడమ్మ ఇక చెల్లదంటేను
చౌడమ్మ మీ పాలు సాయమై వుంటేను
యిలమెచ్చగా తేజ మెక్కమని రంతా

!!చూడ బోదము రారె !!

భరితముగ సుగ్నాన పరమ దురినూహించ
పర దేవి ఈశ్వరీ బాలశంకరి చౌడు
అని పలికినంతలో ఆకాశమున నుండి
ఓహెూయని దేవి వచ్చి ప్రత్యక్షమై

ముని వంశమున తొల్లి మునులందరూను గూడి
తోలుత ఈ జనసంబు తోడు వెలసితియ్యా
నాడు మీ కొరమిస్తి మేలుకొమ్మని పల్కి
తనలోన మాయమై తానుండెనంతా

!!చూడ బోదము రారె !!

ధీరుడై సరవయ్య తేజంబుతో వచ్చి
అంచితంబుగ జనులు యెంచుకొని వేడుకొని
కులగురువు చౌడమను కోరి సన్నుతి జేసి
కాశి కంకణ జడలు క్రమముతో ముడివేసి

బంగారు వర్ణమై ప్రజల గుండములోన
కలిపెలను ఉడికేసి కంచు గుర్రము చేసి
కళ్లెములు పల్లెములు పసిడి అందెలతోన
సందించి తెచ్చెనే గురవయ్య దాన్ని

!!చూడ బోదము రారె !!

బాసురంబుగ జేరి బండారు కేశవులు
మహాదేవి చౌడమను మతిలోన తలపోసి
భూపతులు బ్రాహ్మణులు బంధు పెద్దల నెల్ల
సెలవడిగి ప్రేమతో చేరి గుండము చుట్టూ

వలనప్పగా తిరిగి వచ్చిగుర్రము చేరి
గమనించి దానిపై కళ్లెంబు చేబూని
వీధి వీధిన యందు వేడ్కతో మొరయించి
రాజు సభ కే తెంచె రౌద్రుడై తానూ

!!చూడ బోదము రారె !!

వీరశేఖరుడెంతో యితాయనని పల్కి
శాంతంబు కొమ్మని చెయ్యెత్తి పలుకంగా
అంతలోపల చూడ ఆ ఆగ్ని గుండంబు
పంతములు వీడేరు పాలు నెయ్యియు పొంగే

భ్రాంతిగా మన తేజ బంగారు వర్ణమై
కొంత సేపటు చూడ కోరికలు దీరంగ
యంత లింతలు పుట్టె యిలలోన యని పల్కి
అంత పువ్వుల వాన అటు జల్లు కురిసే

!!చూడ బోదము రారె !!

రాజు పట్టపు దేవి రాజీవ రత్నంబు
తేజ మలరగ విందు దివ్యాన్నముల చేత
భోజనం బొనరించి పుష్ప గంధములిచ్చి
బాగుగా కర్పూర బాగాలు యిప్పించే

రాజు వీధిన మహారాజు లమరంగ
మోజుగా మొరయించి మనసు తన పురిలోన
దివి జనులు మెచ్చంగ
దివ్యాన్నముల చేత భోజనావలి చేసి బోరు కొలువంగ

!!చూడ బోదము రారె !!

వీరులందరు కూడి వీరశేఖరు తోడ
జలజాక్షి కొలుపాకు చౌడమ్మ సన్నిధికి
చనుదెంచి పన్నీరు జనకంబు లాడించి
జాలువా బంగారు మేలు సొమ్ములు పెట్టి

సలిలితంబుగా జాజి పూలు పూజలు చేసి
పలుమారు శరణనుచు భరితముగా నుతిచేసి
పలుకుమని చౌడమను పదివేలు పిలువంగ
పిలిచినంతట మిగుల ప్రేమతో పలికె

!!చూడ బోదము రారె !!

సందేహ మేలనె సకల సమ్మతమైన
కార్యములు గైకొన్న ఘనులు మీరవుదురని
మీలోన సరవయ్య మేటి భక్తుడు మాకు
అతని కన్నా అధికుడవనిలో మెచ్చంగ

భరిత మానసుడైన బండారు కేశవులు
ఇద్ధరందున నిలచి యడబాయి కుందునని
సత్యమని చౌడమ్మ చెయ్యెత్తి పలుకంగ
చేతులలరగ పూజ చేసే సరవయ్య

!!చూడ బోదము రారె !!

51.....!! కరమర దుగదర పదము !!

కరమర దుగదర కంద నూలికర
కంతుని పుత్రీ జాతరకూ
రమ్మని పిలిచిరి వీరుల నెల్లా
నెమ్మది పున్నమీ నాటికిని

యిరువది నాలుగు దశలందుండిన
వీరులు కదిలిరి వేడుకతో
నల్లని ఎర్రని తెల్లని పచ్చని
పసుపూ గొడుగుల తోమెరయా

వినరయ్యా చౌడమ్మా మహిమలు
వివరముతో మీరెవరైనా
దూషణ చేసిన రాజేంద్రునకు
దుర్గా మమ్మడి కనలేదా
మల్లయ్య మమ్మడి కనలేదా

పంచె వన్నెలా గొడుగులు పడిగెలు
మించుగ పలికేటి బేరులతో
వచ్చిన వీరులు పరమేశ్వరికీ
హెచ్చుగా వందనములు జేసి

పరిపరి విధముల యిష్టాన్నంబులు
పర శివ మూర్తికి నర్పించీ
శరణని వీరులు నైవేద్యంబులు
చేసిరి ఎంతో వేడుకతో

!! వినరయ్యా చౌడమ్మా !!

సంతోషంబున నిర్మించిన కడు
యంతో వింతగ ఒక జ్యోతి
వీరులలో పెద వీరుడ రమ్మని
అరుదుగ జలకము లాడించి

దండిగ మించిన ఖంద్రజ్యోతిని
తడయక శిరసున పొందించీ
రమ్మని కొమ్మని భూతాలకు బలి
రక్తానంబులు చల్లిరిగా

!! వినరయ్యా చౌడమ్మా !!

సుందరమైన గొడుగులు పడిగెలు
చూడగ కేతనములు మెరయా
అందముగ శ్రీ గంధము కస్తూరి
పొందుగ యీభూధి పైనిండా

గరిమత గజ్జెలు అందెలు మూగలు
ఘల్లున ఘల్లున మ్రోవంగా
సిద్ధముగా శివమూర్తిని పాడిరి
రద్దుకు తాలా గతు లెగయా

!! వినరయ్యా చౌడమ్మా !!

పరి పరి విధములు ప్రస్తుతి జేసిరి
భల్లుది ముదమున భగవతికీ
అరుదుగ దేవేంద్రాదులు కనుగొని
అలుగులు సేవలు అధికముతో

భూరి భయంకర భేరీ రవములు
భూపతి నిద్దుర భేదింపా
రాజేంద్రుల మొగసారి ముందర
రాణవ కదిలెను మెరవనితో

!! వినరయ్యా చౌడమ్మా !!

రద్దుకు నిద్దుర చెడుకడు రాతిరి
రమ్మని మంత్రులు పిలిపించి
అక్కడ కడు రద్దేమిటి కెవ్వరు
యన్నడు యెరుగము యిలలోన

మనపురిలో తమ సందడి గూడదు
మన్నన సేయక పొమ్మనిరీ
సెలవులు గైకొని వచ్చిరి మంత్రులు
చేరిరి వీరుల నడిమికిని

!! వినరయ్యా చౌడమ్మా !!

భూపతి పంపిన వస్తిమిరయ్యా
బుద్ధిగ వింటే తెలిపెదమూ
అరదుగ రాతిరి సరిపొద్దున మీ
అద్భుతమైన మహిమలతో

చెలగుచు వచ్చిన భూపతి నిద్దుర
చెడునని మంత్రులు వివరింపా
నిద్దుర చెడితే చెడుగా కకడు
రద్దున కదిలెటి విడవముగా

!! వినరయ్యా చౌడమ్మా !!

వద్దన్నా వినకుండిన రాజుకు
యిద్దరు పెద్దలు వివరింపా
బుద్దెరుగని కోపముతో నాతడు
గద్దరి తనమున గర్వించి

నిబ్బమంతా నిలువక సేవలు
పబ్బము చెరుపక పంపించే
గడు సరియగు భూనాయకు పంపున
తడయక వీరులు చేరిరిగా

!! వినరయ్యా చౌడమ్మా !!

ధరపతి ముద్రలు గడచిన మనజులు
తడయక పంపున యమపురికి
అంతయు కనివిని యంతము లెరుగక
ఎంతటి మూర్కులు మీరనుచూ

కదబడి దంచిరి వీరుల నెల్లా
కటినపు గుండెలు పగులగనూ
బంధుర తరమున చేసిన పబ్బము
ఫల హీయనమై పోయనుగా

!! వినరయ్యా చౌడమ్మా !!

వచ్చిన వీరులు వేడుకలడిగి
వచ్చిరి చౌడమ నగరికినీ
యేమో చేయము జాతర చెడితే
యెరుగక అటువలె నున్నావు

తల్లివి నీవని సమ్మతిమమ్మా
తొల్లిట వరములు నిజమనుచూ
సతతము నీ వర మేముంటిమి
గతమై పోవుట యెరుగముగా

!! వినరయ్యా చౌడమ్మా !!

తెంపుగ దేవిని నిందలు చేసిరి
ధీనత వీరుల భయమందీ
పూజలు నైవేద్యంబులు చేయక
పొందుగ తలుపులు బంధించీ

అన్నము నీరును గైకొని కొందరు
పన్నుగ పండిరి యిలపైన
నమ్మిన వీరుల ఆపద కోర్వక
కొమ్మని అభయము లిచ్చెనుగా

!! వినరయ్యా చౌడమ్మా !!

తాండవమాడుచు రెండో దినమున
మండల భూపతి భయమొందీ
పన్నెండు బారలు పెరిగిన కోట
మెండుగ యిలపై పడదన్నీ

హరి హర రథములు గణముల కెల్ల
కడుపున శూలాలు గనిపించి
వేడుక మించిన రాజేంద్రునకు
యెర్లు మర్లు చేశనుగా

!! వినరయ్యా చౌడమ్మా !!

మతి గతమైన రాజును తోడుక
మంత్రులు నలుగురు చనుదెంచి
వేడుకలడిగి యిలపై బండిన
వీరులకెల్లా వినయముగా

కర్మలు మీరని పొమ్మని విడువక
రమ్మని మిమ్ముల రాదీశీ
అరుదుగ మము యీపురి యేలించితే
మీరే దైవము సాయముగా

!! వినరయ్యా చౌడమ్మా !!

మహి పడి పొర్లగా పండిన వీరులు
మంత్రుల ప్రార్థన వినిలేచి
సంచిత కర్మము లెంచగ నేలా
కొంచపు జీవులు యిలలోన

బ్రహ్మ విష్ణు రుద్రాదుల కెల్ల
బ్రహ్మము తానై యుండెనుగా
మము బోటిదములు చేసిన నేరము
మంచిది యని ప్రజలెంచరుగా

!! వినరయ్యా చౌడమ్మా !!

అంచితముగ విని వీరుల మాటలు
అవునని మంత్రులు యిట్ల నిరీ
మీరే దైవము కొలచిన వారికి
మీకే తెలుసును మహిమనగా

అదరయ్యా యీలాగున బలుకుట
అవునని మంత్రులు యిట్లనిరి
మా పాలిట యీ దైవము కలిగితె
మమ్ముల యిటువలె శేయరుగా

!! వినరయ్యా చౌడమ్మా !!

మించిన కార్యము లెంచగ నేలా
మీదట కార్యము వినరయ్యా
వగటికి ముమ్మది నేరములిస్తే
ప్రకటము కాదని పలుకంగా

సమ్మతి కొమ్మని మంత్రులు పలుకగ
రమ్మని తలుపుల తీసిరిగా
తలుపులు తీసిన తల్లికి వీరులు
తడయక పూజలు చేసిరిగా

!! వినరయ్యా చౌడమ్మా !!

ధరపతి ననియే గర్వము గైకొని
తెలియక చేసితి నేరములు
చేసిన నేరము లెంచకు తల్లీ
దోషములన్ని యడబాపు

అని యిలాగున అనేక విధములు
అందరు వీరులు కొనియాడ
మొనమొన రంజిల్లు శిరమున వున్న
మల్లెలు మొల్లలు రాల్చెనుగా

!! వినరయ్యా చౌడమ్మా !!

పన్నుగ యిలపడి మెరిసెటి మల్లెలు
ప్రార్థన దోశిట పోయగనూ
కర్మము తెగి కడు నిర్మల మతుడై
కని విని దేవుని కొనియాడ

అంతా యింతని యెంచని మాటలు
సంతోషంబున యిప్పించే
కొసరక ముందే వక పదివేలు
కొమ్మని వీరుల కిచ్చెనుగా

!! వినరయ్యా చౌడమ్మా !!

యిచ్చిన రూకలు యెచ్చము జేసి
హెచ్చుగా వీరులు వేడుకతో
పంచమ జ్యోతులు మించుగజేసి
పల్లెము కప్పెర నిర్మించి

చంచలమున కడు చందన వెలిగితే
మించిన వీరులు రమ్మానీ
చిత్తము నందు చలనము జెందగ
శిరములపైనా మోపిరిగా
!! వినరయ్యా చౌడమ్మా !!

పంచమ నాదులు మించుగ చేయగ
పట్నము లోపల మెరువనితో
రాజస మలరగ చౌడమ కదిలెను
నిజముగ ప్రజలందరు చూడ

పురమున వెలసిన పురజనులందరు
పురాహర పుత్రికి ప్రీతిగనూ
యదురుగ బోనము యాటలతోన
యంతో సంభ్రమము చేశిరిగా
!! వినరయ్యా చౌడమ్మా !!

జయ జయ మంగళ జయ భగళాయని
చేతులు చేకొని హారతులు
చల్లని చూపుల నల్లని తల్లీ
మెల్లగ నగరికి వచ్చెనుగా

తెల్లమిగా ధర గుర్రము సరవయ్య
యల్లము రంజిల్లు యేలెనుగా
!! వినరయ్యా చౌడమ్మా !!

52.....!! అట్టి భూమి !!

అట్టి భూమి ఆకాశంబున
విష్ణు మాయలు పుట్టెను
అతని నాభిన బ్రహ్మ పుట్టెను
అఖిల లోకము లాయను

సకలమైన జీవరాశులు
సంతోషంబున వుండగా
అట్టి జీవులలోన భువిభు
అధికులై జన్మించిరీ

ఆరుగూరు చక్రవర్తులు
పదార్గూరు రాజులు
చక్రవర్తులు యేలిరయ్యా
సప్త దీపాంత్రాలనూ

వెండియను నవకొండ భూములు
యేలి రిలపై రాజులు

ధరని తొగట ప్రజలు చేసిన
ధర్మ కథలు వినరయా
చౌడమ్మా కథలు వినరయా
సాహసంబున నాడు రాజుకు
సాయమైన వీరులూ

భూసురోత్తము ఆదిగా గల
భుదులు పాలన చేయుచూ
సాధు సజ్జన ధర్మ నిరతులు
సమ్మతిగ పాలింపుచూ

కొండ దుర్గము వేయినూర్లు
నిండు వేడుక తోనయా
నేల పట్నము పానుగల్లు
సమ్మతిగ పాలింపుచూ

యాభైయారు దేశాల రాజులు
వెంట కొందరు నడువగా
సర్వనందన వనము కేగెను
సకల సేవలు కొలువగా

ఆట పాటలు గ్నాన విధ్యలు
అధికమోదము తోడనూ
కోటి గొడుగులు మెరయ భూపతి
కొలువు దీరై వుండెను

!! ధరని తొగట !!

అంచితంబుగ భట్లు పొగడిరి
అధికమైన బిరుదులు
భట్లు పొగిడిన విధము గైకొని
పరగ భూపతి పలికెనూ

సాటి యవ్వరూ లేరు మాకును
సమము జెప్పుము జగతిలో
దీటుకొని జగడంబు చేయగా
దీరులెవ్వరు లేరయా

యన్నగల్లా రాజులెల్లా
యేనుగూల బారలు
ఏక సింహ్మము యేనుగులపై
ఏడు దీ పాంత్రాలనూ

!! ధరని తొగట !!

యిట్లు పంతములాడు చుండగ
యెంచి భూపతులందరూ
మంచిదని తలపోసి పిమ్మట
మహా కోపము జేశెను

రాక నిలచిన మానవేంద్రులు
రమ్మటంచును వ్రాసిరీ
జాబు చూచి రాక నిలచిన
సతులు మీరై వుందురూ

చదువుకొని భూపాల చంద్రులు
తడయ కందరు పలికిరి
యంత పంతము లాడు భూపతి
యేమి కారణమనుచునూ

!! ధరని తొగట !!

మగధ మక్షపు రాజు లాదిగ
మహా కోట్ల బలములూ
ఆరుకోట్ల తురంగాలు
ఆరువేలా గజములూ

అరుదుగా వేయి రథములు
అవనిపై నడువంగనూ
ఎంచ కూడని కాల్చలంబులు
యేకమై నడువంగనూ

సకలమైన మానవేంద్రులు
సంభ్రమముగా వెడలిరి
వర్ణ భూ విభులందరూను
ఒక్క చోటనె కూడిరీ

!! ధరని తొగట !!

భూరి దారలు భేరి మ్రోతలు
భూమి తల్లాడించగా
ఏకముగా భూమి కోటలు
యెన్ని దుర్గములన్నియూ

సాహసంబున మంచి భూములు
సకలమున సాధింపుచూ
పంతముగ చతురంగ బలములు
పానుగంటికి నడువగా

పట్నమెల్లా తల్లిడించెను
ప్రజలు చెప్పిరి రాజుతో
రాజు మంత్రుల పిలవనంపి
రణ భేరి యించనూ

!! ధరని తొగట !!

మేటి ధానవ వీరులందరూ
కోటి రథములు మెరియగా
బోరునా తమ పురము వెడలిరి
పొందు పరచి రణముకూ

తమ కులంబున ఊరు పేరును
తల్లిదండ్రులు బాడుచూ
కలసి యుద్ధము చేయసాగిరి
కడకు యన్నడు లేకనూ

పాయకను జగడంబు చేసిరి
పరగ పండెండేండ్లనూ
మడిచే భూపతి బలము లెల్ల
మహిమ మీదను గూల్చిరి

చిక్కి భూపతి సొంపు దట్టి
చింత చేయుచు దీరుడై
పంత మాడితి నేను సభలో
యింత పని నే నెరుగకా

!! ధరని తొగట !!

మహానిధి మల్లప్ప మంత్రి
మంత్రి శేఖర వినరయా
ఎంత పని మన మీద కొచ్చెను
యేమి పనిగా తలుతుము

అనుచు మంత్రులు తాను తన సతి
అధిక చింతలు చేయసాగిరి
మొదట మంత్రులు చెప్పిరయ్యా
మేటి వార్తలు వినమనీ

తల్లి చౌడమ వరము చేతను
తొగట వీరులు పుట్టిరి
ఆడి తప్పరు పలికి బొంకరు
అధికమైనా వీరులు

వారు చేసిన పనులు చాలా
వసుధ యవ్వరు చేయరూ
చేయ జాలరు యిట్టి పనులకు
జాగ్రత్తగ పిలుపించుమా

!! ధరని తొగట !!

ప్రియము చేసి తోడు తెమ్మని
పిలువ నంపెను భూపతి
వచ్చి రాజుకు మ్రొక్కివీరులు
వార్త లేమని అడిగిరి

మమ్ము కొలచిన రాజు లెల్లను
మాకు వై రై వచ్చిరీ
వైరులను ఖండించి ద్రుంచి
వసుధ పాలన చేయరీ

మమ్ము మా కృపదేవి చౌడమ
మాతవై రక్షింపవే
దాపు యవ్వరు లేరు మాకు
తల్లిదండ్రులు మీరయా

అన్నదమ్ములు ఆత్మ బంధువు
అన్ని విధములు మీరయా
సర్వతా మిము నమ్మినామని
చాలా భూపతి పలికెనూ

!! ధరని తొగట !!

సంతోషంబున మానవేంద్రుని
జడియ వద్దని పలికిరీ
గంధ విడ యము లందు నడిచిరి
గనులు చౌడమ నగరికీ

జగన్మాత పరంజ్యోతికి
చెలగి పూజలు చేసిరీ
దేవి చౌడమ తోడు రమ్మని
తేజమలరగ మ్రొక్కిరీ

అవును కాదని పలుక కుండిన
అందరు కడు దీనులై
కొంతసేపటు జూచి శిరములు
కోసి ముందర నిలిపిరీ

అట్టి శిరముల జూచినంతనే
అద్భుతంబుగ పలికెను

!! ధరని తొగట !!

హస్త కంకణాలు చౌడమ
అభయ మిచ్చి లేపెను
ఆయుధంబులు నాటకుండగ
అపుడు దీవెన లిచ్చెనూ

అట్టి చౌడమ నమ్మి వీరులు
అందరూ కొనియాడుచూ
కంకణంబులు గట్టిగానూ
కాశీ లమరగ జుట్టు

బహు విధంబులు పట్టి పంతము
లాడుచుండగ రాగనూ
రామ రామని నడువ సాగిరి
రాజు చౌడమ యంబడి

పంచముఖములు మెరయ చౌడమ
బాసురంబుగ వెడలేను
వరుస సమములు నడిచి వీరులు
దీరులై కోలువంగనూ

!! ధరని తొగట !!

అట్టి దేవిని జూచి వీరులు
అందరును కడు భీతులై
కానబడవె చౌడు మహిమలు
కండ్లు కానుక బలములూ

యెందు జూచిన కానరాక
యెనుక ముందర నడిచిరీ
అట్టి సమయము నందు వీరులు
అద్భుతంబుగ కలిసిరీ

యేనుగు గుఱ్ఱాల రౌతులు
యేకమూగ గెడిపిరీ
రథములకు సారథులు రథికులు
రణములో కండించిరి

కాలభైరవ మూర్తి బోలే
కాల్వలంబులు దొర్లెను
కొట్టినే కోటాను కోట్లా
కొండలాదిగ వేశిరి
!! ధరని తొగట !!

పోరు గోరంబైన రక్తము
యేరులై యిల బారెను
ఘోర రణమున నిలువ జాలక
కొందరిలపై పారిరీ

వారు శిఖరములందు దాగిరి
పంతమింతయు లేకను
అట్టి రాజును చెరలో బట్టి
అంపిరీ తమ పురికిని

భీకరంబుగ భేరి మ్రోతలు
యేకముగ మ్రోయంగనూ
జయము గైకొని వీరులందరు
శాంభవిని కొనియాడుచూ

రణము గెలిచి మల్లి రాగను
రాయ భూపతి జూచెను
పంచ మహానాదములు మెరయగ
పట్నమెడలీ వచ్చెనూ

!! ధరని తొగట !!

వచ్చే వీరుల జూచి భూపతి
యెచ్చుగా కొనియాడుచూ
దొడ్డ యన్నము చేసి వీరులు
తోడి తెచ్చెను నగరికీ

గంధ విడియములిచ్చి భూపతి
గంధ కస్తూరి భూశను
మీరు చేసి మేలు సరిగా
మేము చేయజాలము

శిరులు మెరయగా మేలు పొందిన
శికా వుంగర మిచ్చెను
పట్నమూలు కానుకాలు
గౌరంబున యిస్తిమి

మేము యేలే రాయ పట్నము
మీకు యిస్తిని కొమ్మనీ
యాభైయారు దేశాలు యిస్తిని
యేలు కొమ్మని పలికెను

!! ధరని తొగట !!

రాజ్య భోగము లెల్ల వల్లము
రాజు వినమని పిలికిరీ
నీకు చెల్లె రాయ బిరుదులు
మాకు యిమ్మని అడిగిరి

తనకు కులసతి అయిన ధర్మ
నీతినీ పిలిపించెనూ
వీరులడిగిన బిరుదులిమ్మని
వివరమేమని అడిగెరాజు

మానమూలు గాచినట్టి
మహా గనులగు వారికీ
యేమి అడిగిన యియ్య వచ్చు
యీశ్వరాదులు సాక్షిగా

యింతకన్నా బాందవులు
మనకెందు చూచిన లేరయా

!! ధరని తొగట !!

కోరినటు వలె ఇచ్చి పంపుము
కొదవ లేదీ మాటకు
మంచిదని తన భార్య మాటలు
మనసులో తలపోశనూ

పంచ వన్నెల పట్టు గొడుగులు
పరగ వింధ్యా మరలునూ
ధరణి ఉత్తమ డంగ బిరుదులు
ధారపోశను వేడ్కతో

ధవళ శంకులు బిరుదు పడిగెలు
ధారపోశను వేడ్కతో
యంచగా రవి చంద్ర సూర్యులు
యెన్ని దినములు వుందురో

అన్ని దినములు కీర్తి బొందుచూ
అనుచు విడియములిచ్చి పంపెను
తేజ మలరగ గురము సరవయ్య
దేవి చౌడమ వెడలెనూ

ధరణి తొగట ప్రజలు చేసిన
ధర్మ కథలు వినరయా
చౌడమ్మా కథలు వినరయా
సాహసంబున నాడు రాజుకు
సాయమైనా ..

53.... !! యెరుక పదము !!

యంచ పూర్వము నాడు చౌడమ
యెరుక చెప్పిన చందమూ
వంచ తనయా ముగురు మూర్తులు
యంచవలెనని ధర్మ దేవత

కురులు చక్కగ దువ్వి మిక్కిలి
కొప్పై సవరము తోడనూ
కురుచ యేనుగు తొండమాయను
కుంభ జడతా దీర్చెను

పూట పూటకు కలలు దేరెడు
మేటి యగు నెమ్మూమున
తేజముగ యీభూది రేకయు
తిలకమును దరియించెనూ

కలికి కన్నుల సొగసు మీరగ
కాటుకా ధరియించెనూ
పాలతిగా ముత్యాలు పాపిట
బొట్టు వేగము బెట్టెనూ

పమజులా కమ్మాలు బుగడలు
బావిలీలు జంపులు
గనమైన కంఠ సరములు
కంకణం బులు పెట్టెను

సరిగె మొగ్గలు పట్టు పుట్టమూ
సమ్మతంబుగ గట్టెనూ
గజ్జలా వడ్డానమప్పుడు
కదియ నడుమున దీర్చెనూ

జంట పాదములందు గజ్జెలు
సరసముగ మేలందెలు
గురుతరంబుగ పుట్టు యేరుకల
కొమ్మ వేషము దాల్చెనూ

సంకు పూసలు పేర్లు యెరుకల
జాతి సొమ్ములు బెట్టెనూ
పొంకముగ రత్నాలు చెక్కిన
బుట్ట శిరసున బెట్టెనూ

చిన్న లమరిన ఎడమ చంకన
చిన్న కుర్రను గట్టుకా
మెట్టినే యొక యోగమునా
మేటి అయినా యెరుకతా
దిట్టముగ శ్రీ లక్ష్మి రీతిన
తేజరిల్లెను యెరుకతా

యేకముగ లోకముల వారికి
వాక్కు పరచిన యెరుకతా
సర్వ మంగళ నందవరము
చౌడుమాంబ మహిమలు

చక్కదనమున కుప్ప జేసుక
చందనము యిరువందుచూ
గ్రక్కునా కైలాస పట్నము
కాంతి వేడుక తోనయా

మైలు చాటున వుండి గ్రక్కున
మెరుపు మెరుపో యనగనూ
సొగసు బెలుకులు జూచు వారలు
సోద్యమందుచు రాగనూ

వీధి వీధిల వాడ వాడలు
యింతగా వీక్షింపుచూ
మదన కలిగిన బుద్ధిమంతులు
మెచ్చినే యూళూ్ఫరగా

యెరుక యెరుకో అమ్మలారా
యెరుక అడగరె అక్కలారా
యెరుక అడిగరె మీరు కోరిన
యేరుక నేనెరిగింతునూ

మరుగు బెట్టిన నేను మీకు
మనసులో గుబ్బెల్ల జెప్పెద
కరుణతో నట మీదవత్తరు
గాక నిను వాదింపుచూ

రుద్ర కన్యలు జూచి తమ తమ
రూఢిగా విషయము చెందుచూ
భద్రముగా గౌరమ్మతోను
యేర్పరచి వివరంబు తెలుపగ

పిలువ నంపిన వచ్చె యెరుకత
ప్రియములాడుచు గౌరు నగరికి
సలిలతంబుగ కూర్చోని
సరస సల్లాపంబు లాడుచూ

మొదటి లో ముత్యాలుదేచ్చి
మొక్కకుప్పము జేసి బెత్తము
తరుని చేతికి యిచ్చే సురులను
తలచి మ్రొక్కుచు చెప్పసాగెను

చెల్లాలా నీ పతికి ఒక్క
చేటు రాగల పంతమున్నది
కల్ల కాదు హరీ కాలు
కన్ను కలిగిన మౌని వచ్చెను

వచ్చితన్నిన మౌని మీదికి
వుగ్రమూర్తికి రౌద్రమూ
తెరిచే మూడు కన్ను తెరచిన
యల్ల దిక్కులు వనికెను
కోటి వేల్పులు అపుడు మూర్చిలి
కుంద పంతము కలదనీ

!! యేకముగ లోకముల !!

పాటలాదరి యెత్తి తల్లి
పతికి శాపము బెట్టెనూ
ఒక్కనాడు బ్రహ్మ సభకూ
వచ్చెనూ మీ తండ్రి దక్షుడు

గ్రక్కునా ముక్కంటి దక్క
కడమ సభ వారందరూ
అక్కజముగా లేచి మ్రొక్కితే
హరునతో మీ జనకుడూ

యక్కసముగా నొక్కులాడితి
వేడ్కతో నొక యాగము
చాయదలచిన సురులనెల్లా
జాగ్రత్తగ పిలిపించెనూ

నిన్ను పిలువక శివుని పిలువక
నిరాధారము చేసెను
కన్న తండ్రి పిలువకుంటె
ఘనత తక్కువ కాదని

కదలి నీవై పోయి నిలచితే
కన్ను లెత్తి చూడక
పెదవులెత్తి మాటలాడక
ప్రియము చేయక వుండిన

కటిన పాపి పుట్టినట్టి
కాయ ముంచగ రాదనీ
చటినతో తెగి మరల హిమయై
చంచలము జన్మింతువూ

పర్వతంబుగ పుట్టి కతమున
పార్వతిని పేరందుచూ
సర్వమంగళమూర్తివై గత
శాంభవిని కొనియాడుచూ

శివునితో కళ్యాణ మొంది
శిద్ధముగా నీవుందువూ
బహుడు దక్ష యాగమంత
భగ్నముగ గావింప వచ్చి

హిమావంతుని మెప్పించి
యెంచి నిను పెండ్లాడ బూనెను
సమయమున ఆ బ్రహ్మదేవుడు
బాలనిను మోహింప దలచెను

హరుడు మిక్కిలి కోపగించుక
హజుని మస్తక మనచెనూ
కరమ కంటిని బ్రహ్మ పునక
కప్పెరాత నిలచెనూ

!! యేకముగ లోకముల !!
పరామేష్టి పునక బుట్టక
బహుడు భిక్షములెత్త వలశను
స్థిర తరంబుగ జాతి బిక్షము
దేహి అనుచు పలుకుచూ

గురుతరంబుగ లోకమంత
గురూమూర్తని పేరుతో
గారవంబున రాగ జూచి
కనక పీటము వుంచెనూ

యదుటమని సింహాసనంబున
ఎన్ని కథ లో దీర్చెనూ
పదము లాదిగ స్థిరము తుడగా
బానుచంద్రుడు జూచెను

యిప్పుడెక్కడ వుండు దానవు
యేమి నీ పేరనియునూ
ఉత్త మొత్తము డనడి చెల్లు
ఊరి పేరు లేనివాడు

ఆది పురుషుండనెడి విభుడు
అతడు నేనై వుందునూ
పాదుగా తలితంద్రులాను
ప్రాణ పదమని వుందునూ

అత్త మామల ఆత్మ సకులూ
ఆదరింపుచూ నుందునూ
మత్త గజములు బోలు కొడుకులు
మగువ ముగ్గురు కలరనీ

చక్కనీ కోడండ్లు ముగ్గురు
సఖి యనీ సరి వారలూ
యక్కడెక్కడ యనగ నేమి
యల్ల లోకము లెల్ల తిరుగుచూ

యెరుక కలిగిన వారు నాపై
యెరుక తందురు కోమలి
అరుదుగా నీ కోర్కె జెప్పెద
అడగుమని తాననియనూ

యింక మీదట నీదు విభునకు
హింస రాగల పంతమున్నది
పంకజాసల కడుకు నొక్క
పద్మ నేత్రుని గనియనూ

మౌని వచ్చి తన్ని తేను
మగడు కోపగించును
మనినా వినువమ్మా యంతటి
పతికి శాపము బెట్టెనూ

పరగ గుడి గోపురము లేకను
బ్రహ్మ దేవుడు శివుని చేతను
కరుణ చెడి తల గొట్ల మాని
గర్వమనుచు నటించనూ

!! యేకముగ లోకముల !!

అనిన చింతలుమాని ఆ జగ
దాంబతో యిట్లనియెను
వినవె యెరుకల కొమ్మయిప్పటి
వివరమేమో తెలియదు

తపసి యవ్వరు వంపు చేతను
తాను యిచటికి వచ్చునూ
కపటి యైన మొగిని నెందుకు
కరాకంటుడు కొట్టునూ

అట్టి వివరము జెప్ప మన్ననూ
ఆదిపారం జ్యోతి యందు
పుట్టినట్టి ముగ్గురు మూర్తులు
పోసరించుక వంచనై

బృగుని పిలచి హరీకాల
బిరుదుగా తానొసగి పంపిన
తెగువ నిటువలె చేయునాతడు
దిట్టమా నీ కోర్కెలు

దక్షయాగము నందు శాంభవి
దాన మహిమావంతునీ
కుక్షి నా జన్మించి వుండగ
కోర్కెతో కరకంతుడు

తాను పార్వతి కూడినప్పుడు
దాత యటు మోహించెనూ
అనిన మిత్తము హరుడు కొట్టును
అదృశంబై పోవునూ

అంతలో వైకుంఠ పురమున
కరిగె యరుకో యనుచునూ
వింత వింతలు వీధి వీధులు
యలయ దిరుగుచు వుండగా

శ్రీరామయని మేడ మీదకు
శీఘ్రముగ పిలిపించిరీ
మేరగా రత్నాల పీటము
మీద యిద్దరు ప్రేమతో

బోరునా కూర్చుండి మెలగుచు
బుట్టి దింపుచు మ్రొక్కు చూ
తోరమున మదిలోని కోర్కెలు
తోయ జాక్షికి చెప్పుచూ

శరను స్థలమున కన్ను కలిగిన
సన్మునేంద్రుని వశముగా
వరము గైకొని వచ్చే తలచగ
పరగ జాక్షిని తన్నేనూ

పరగ శ్రీ హరి ఆ మునేంద్రుని
పాద నేత్రము లొత్తునూ

!! యేకముగ లోకముల !!

శరణు నయమున వచ్చినపుడు
శాపమిచ్చెను సమయమూ
యెంచి చూడగ దశావతారము
యెత్త వలసెను శ్రీ హరీ

అంచితంబుగ నీవు అతనితో
అన్ని రూపములెత్త వలశను
ఆరునొక్క జన్మమున
అతని బాసి పది నెలలు

సారజాక్షి నీవు లంకలో
చరలో చిక్కియుందువూ
అనుచూ చెప్పి అదృశ్యంబై
విమల నాథుని కొలువు కేగెను

విమలముగ దేవేంద్రుడుంతనే
వేడ్కతో కూర్చుండ బెట్టుక
వనిత కశ్యపు అహల్యానూ
వలసి పొందిన గౌతమునితో

వినయ మొందిన శాప వశమున
వేయి కన్నులు కలిగెను
అదియుగాక పుత్రి జంపిన
అచ్యుతో స్వర్గంబు బాసి

కుదురుగా భ్రమ తప్పి వుండగ
కుముద నాదము నందు దాగి
వుండగా కొన్నాళ్ళ కెప్పటి
కుట్టుతుండ్రై వెలశనూ

!! యేకముగ లోకముల !!

కండితంబుగ జెప్పి వేగమే
కాశికాపురి చేరెను
అచట నుండిన గనమునేంద్రులు
హరిహరా బ్రహ్మాదులు

కచిత మెరుగక యెచ్చు తగ్గులు
గాక నిను వాదింపుచూ
వారి లోపల చేరి మీకును
వాదమెందుకు ననుచునూ

కోరిమితో మీ బుద్ధి కెంపుగా
గురుతునే నెరిగింతును
ఆదిశక్తి పరంజ్యోతి
అనెడు శ్రీ చౌడమ్మను

భక్తితో మీరడిగినతేను
బట్ట బయలుగ జెప్పితి
అనుచు చెప్పిన గురము సరవయ్య
పాలిటానూ వెలసితీ

సమ్మతిగ మా నందవరము చౌడమాంబ మహిమలూ

యేకముగ లోకముల వారికి
వాక్కు పరచిన యెరుకత
సర్వ మంగళ నందవరమూ
చౌడుమాంబ మహిమలూ

54....!! మహిషాసురుని వధము..

55....!! రాజ భూపతి వధము !!

56....!! ధర్మ నందన చక్రవర్తి !!

57...!! భగాలంభను !!

భగాలంభను భజన చేసిరి
బ్రహ్మ విష్ణువు రుద్రులూ
ముగురు మూర్తులు ఆది యుగమున
మనోద్యానము చేసిరీ

పరాత్పరమను వస్తు వాయను
ప్రణవ రూపము లాయనూ
విరాట్పవుని వుద్భవించెనూ
ఆది ప్రకృతి జననమూ

స్వరాట్పవులో శక్తి పుట్టెను
సహజ రూపము లాయను
స్వర విరాట విరెంటి యందున
శిభా భగవతి ఆయనూ

కరుణ పొగవలె వీయ ప్రకృతి
ఘనత కెక్కిన మూరతీ
శరణ శశి చెందాంశ రూపము
సదానందా బ్రహ్మమూ

అరయ దీనిలో ముగురు మూర్తులు
అపుడు పుట్టెను వీరులూ
పరమ రజ సాత్విక తామస
పట్టిరే గుణ బలాలు

!! భగాలంభను !!

తాము పుట్టిన తావు తెలియక
తపము జేశిరి ముగ్గురూ
కామకులు మాకేమి గతియని
కష్టపడిరే బాలురూ

జాము జాముకు కనులు మూసి
జపము జేసుక యుండిరి
ప్రేమతో స్థిర కాలమిట్లు
ప్రనుతి జేసిర భక్తినీ

యామ యామకు కనులు తెరచి
యెందు బోతివి తల్లివీ
మాయనంబున కలలు పెంచిన
మరులు లేదా నీకునూ

యేమి చేతామనుచు ముగ్గురు
యోచనలు తాపొందిరీ
తాము చేసిన పనికి దైవము
తోడు లేకా పోయనూ
!! భగాలంభను !!

బాలకులు తలపోయు చుండగ
బయలు పలికిన పలుకులూ
సొలబొందితి రన్నలార
సర్వకాలము నందునూ

తల్లిమిము యెడ బాసిపోయిన
త్రోవ తెలియదు మాకును
యెల్ల లోకము యెల్ల దేశము
యెల్ల తిరిగితి మింతకూ

కలకాలము తల్లి మాకును
కానరాక పోయనూ
నిలచి యిట్లు తపము చేసిన
నిలకడకు నే మెచ్చితే

బాలలార వినుడు మీకును
బాగుగా నా వాక్యము
తెలియజెప్పెద నేను మీకును
తేటపడగా తల్లినీ
!! భగాలంబనూ !!

మొదలు శిద్ధా భద్ర సింహ్మా
మూడు ఆసనములతో
పదిలముగ నియతాసనంబున
వట్టిరే చుక వూరక

ఆది కుంభక పూని మీరు
అదురుం స్వాధీష్ఠమూ
హృదయ నాభి గడచి శుద్ధి
ఆగ్నేయ భూమధ్యమూ

పరమలా స్వాపంబు నిలుపగ
సహస్రారా పీటమూ
చెదరకము నాల్గింట నడుమన
జగజ్జనని స్తావరమూ

ఆది పారంజ్యోతి వెలుగుచూ
అపుడు కనపడు మీకునూ
పదిలముగ దృఢ భక్తితోను
బాలులార చూడరా

!! భగాలంభను !!

అనుచు పలుకగ ఆకాశంబున
ఆలకించి వినరయా
ఘనతరంబుగ బయలు నమ్మిరి
ఘట్టగా మా ముగ్గురూ

జనని తలచి కూర్చుండిరి
జపతపో ద్యానంబును
ప్రణామయ మధ్యాహ్న ధారణ
పోందిరీ సామాధిలో

అనంత యుగ యోగ ధారణ
ఆదికాలము నందునా
పనిబడిపై మరచిరంతా
పరమ యోగా జ్వా లలు

తన శరీరము తాప మొందిన
తప్ప కాను తల్లికి
తన కుమారుల తపము జూచి
తల్లి కరుణ కలిగెనూ
!! భగాలంభను !!

కోటి పిడుగు ధ్వనియు పుట్టెను
కోటి మించుల కాంతి కలిగెను
కోటి చంద్రుల ముఖము దీప్తియు
కోమలాంగి నిలచనూ

పటు తరంబున పల్లవారున
పాదకములు లుండెను
పుటము బెట్టిన బంగారందెలు
బోరు కొలుపుచూ నుండెను

కట్టు విరందెలు కాళ్ళ గజ్జెలు
ఘల్లు ఘల్లున మ్రోవగా
నడుమ సన్నపు డావు మెరశను
నగరా మించాయను

కుసుమలంబులు కలసి మొగ్గలు
కుచయగంబుల గనతరా
చట్టి మెడ దీప్తాన వతకము
సూర్య కోటులు మెరశెనూ

!! భగాలంబనూ !!

భానుకోటి రత్నకాంతీ
బాలనామనీ మెరశమా
దినమనియు కోటాన కోట్లు
దవడలుండెను దేవికీ

నయన కాంతులు నాతో చెప్పక
నళని కాదు షణ్ముకీ
కన్ను భేమన పైన నున్న
చంద్ర కాంతను కోటియూ

యేమి శేషాపాణి భువన
లావణ్య శృంగారమూ
కనక చీర జతా రవికి
కన్నులెరవి చంద్రులూ

తన కుమారుని చూడదలచిన
దేవిరా కడగంటిమీ
వెనుక ముప్పది మూడు కోట్లు
వేల్పులుండిరి వరుసతో
!! భగాలంబనూ !!

యంత చెప్పదు దేవి కలలు
యన్న డెరుగము షణ్ముకీ
యేము ముగ్గురు అనుచు నుంటిమి
మావలె మహా లక్ష్మిలు

ఆమె వెనుక ముందరుడిరి
అష్టదిక్పాలకులు యముడు
అపుడు వింజా మరలు వేయను
అగ్ని దేవుడు ముంద రెగురుచూ

యమా నైరుతి వరుణ వాయువు
వీచిరీ పంకాలనూ
సోమ వక్రుడు ఛత్రి పట్టెను
శివుడు కైవారంబు చేశను

భూమి ఆకాశవాణి ముందర
నేల పరుపులు పరిచిరీ
ఆ మహాలక్ష్మి వైభవ
అపుడు కంటిమి సురజనాలు
!! భగాలంభను !!

తెలివి కలిగి మేలు కొంటిమి
దేవినిప్పుడు గంటిమీ
పాలజాగిల సాకి మొక్కి
పాదచారకులైతిమి.

నిలచి కర శంభుజము పైన
నిటుల తరమున కరము జేర్చను
తల్లి బాలుర యెత్తుకొని
తడువుగ ఆలింగనంబున

తాలు మూలలు ముద్దు బెట్టుక।
దయా లేక పోతిమి
బాలకులు మీకెంత కష్టము
పడితిరో ఈ వేళనూ

కలవరము పడకుండ మీకునూ
గండ విపినము లందునూ

!! భగాలంభను !!

యెన్ని దేశము యెన్ని భూములు
యంత్రశ్రమలు పడితిరో
నన్ను కానక మీరు యిటులా
నలవినది నా కొప్పనూ

చిన్న బాలలు విడిచి పోయిన
జనని దేవగ తప్పనూ
అన్ని విధములు నాది తప్పని
అన్నలారా మీరు నన్ను

అప్పుడు వొప్పకుండెనూ
విడిచినందుకు నలిగి పోతిరి
మున్న దేహము రూపముడిగి
మహా వర్ణము లాయనూ

తనయులారా వరము అడుగరె
తప్పకా నేనిచ్చెద

!! భగాలంభను !!

అంబవు జగదాంబవు నీవు
యిప్పుడు వరములు యిత్తునంటివి
శంభు తమ్మి శూర విష్ణువు
శరను జొచ్చియు వేడుకొనిరీ

అంబకేశ్వరి మాకు నీవు
యధారూపముతోడను
నిజములు యడబాయకుండుము
దేవి శంకరి మాకును

కంభు కరమున నిన్నుబశి
కష్ట పడితిమి యింతకూ
అంబ నిన్ను విడచి మేము
అరగడియా తాళలేము

యిమ్మగాను వెనుక ముందర
వుండవలె వరమియ్యవే
అంబ జానన అపుడు వరములు
అటులగానే యిచ్చెనూ

!! భగాలంబనూ !!
వినరయ్యా బాలులార
నేను మీ హృదయంబును
జ్ఞానజ్యోతి రూపమయ్యి
ఘనముగానె వెలుగుదూ

నేను మీరు మీరు నేను
యేకమయ్యి వుందుమూ
నేననే స్వాయంబు విష్ణువు
నిలచి వున్నది శంకరా

గహన జాండము కోటులుండును
గుంపు గుంపులు ముగ్గురూ
జనని లయ స్థితి కారణంబున
శ్రేష్ఠముగ మీకుండునూ

తనయులకునూ బోధజేశెను
దేవి విద్యా గానమూ

!! భగాలంబనూ !!

అపుడు దేవి ముగురు మూర్తులు
ఆది పట్నము గట్టిరీ
ఉద్భమించెను బ్రహ్మదేవుడు
ఉత్పతియు తానప్పుడు

యెప్పుతో పోషణము
విష్ణువు యల్లలోకములందునూ
భూపతియు శివుడాయనప్పుడు
పుణ్య పురుషులు చూడను

పదవియును తానిచ్చె దేవి
అదృశ్యంబై పోయనూ
కాపాడితివయ్యా భూములు
కరుణతో యీ లీలనూ

చెప్పనలవి కాదు నాకు
షణ్మకీ ఈ మహిమలూ

!! భగాలంబున !!

ఆదియుగమున దేవితాను
యిట్లు వుండెను బాలకా
బాధ కలిగిన మేము మీకు
భజన చేతుము భక్తితో

యీ దివ్య గ్నాన మంతయు
యిపుడు మీకును చెప్పితీ
సంధ్యలింగా వరప్రసాదము
ముద్దుగా వరపుత్రుడు

సాదు జనత సేవకుండును
కేశవా నా మాయుడు
ఆదిశక్తి మహిమ జెప్పెను
ఆత్మ గ్నానము తోడనూ

చదివి పాడిన వినిన వారికి
సకల భోగము లిచ్చును

భగాలంబున భజన చేసిరి
బ్రహ్మ విష్ణువు రుద్రులూ
ముగురు మూర్తులు ఆదియుగమున
మనోధ్యానము చేసిరి

58.... యిలను సూర్య వంశము

యిలను సూర్య వంశమందున
యిక్ష్వాకు అనురాజు తానై
సలిలతంబుగ సకల భూములు
సరసుడై పాలింపుచూ

తనకు తనయులు లేక యిలపై
తపము జేసెద గాకనూ
అంతలో పురి వెడలి కానలు
కరిగి జలకము లాడియూ

కమల సంభవు గూర్చి తపముల
విమలుడైతా జేయగా
అతని భావము తెలుసుకొని తా
నంతలో వై యేండ్లకూ

హంస వాహన మెక్కి తరలెను
అమరులందరూ మెచ్చగా
అతనికిని ప్రత్యక్ష మాయను
ఆది బ్రహ్మ దేవుడూ

ఆదికాలము నాటి వార్తలు
ఆలకించి వినరయా
తోయజా పుష్పాండ జాముని

తొగట వారకి గురువయా
సుమతి కథను తలచి మ్రొక్కిన
సకల భాగ్యము లిచ్చును "

!! ఆదికాలము !!

యేమి వరములు నీకు కావలె
యెవరు నాకెరుగింపుమనగా
తపము చాయగా నిలిపి బ్రహ్మకు
దండ మిప్పుడు పెట్టెను

పుణ్యలోకము లేలు దాతవు
పుత్రులిమ్మని అడిగెను
యిస్తినోయి రాజశేఖర
యిదిగో కొమ్మని పలికెనూ

కరంబరుదుగ బ్రహ్మదేవుడు
కమండు దకము యిచ్చెనూ
అందుకొనినే రాజశేఖరు
అధిక సంతోషంబునా

అట్టి వుదకము తామరాకు
లందు పోశను వేడ్కతో
పుట్టెనే పుష్పాందు డప్పుడు
పుణ్య తామర కొలనులో

!! ఆదికాలము !!

అతని కనుగొని యిక్ష్వాకుండు
ఆశ్చర్యము బొందెనూ
మహాత్మా మీరెవరయ్యా
మహా చోద్యము లాయను

నీవు చేసిన బ్రహ్మ తపమున
నిజముగ నీ తనయుడు
బాసురంబుగ తండ్రి నీవని
బాహులెత్తి మ్రొక్కెనూ

కరుణ తోడుత కుమారున్ని
గారవంబున పిలుచుకా
ఆనందముతో యిద్దరునూ
అయోధ్య నగరమును చేరిరి

రాజ్యమేలు కుమారునికి
రాజు పట్టము గట్టెనూ
యేలనే పుష్పాండరాజు
యేడు దీపాంత్రాలనూ

!! ఆదికాలము !

యినకులా వంశాబ్ది చంద్రుడు
యిట్లు యేలుచు నుండగా
వంశ గురువు వశిష్ట వచ్చెను
ఒక్క పుణ్య దినమునా

యెదురుగా జని భూవరేన్యుడు
యేక మనసున తోడి తెచ్చెను
విమలముగ పూజించి మ్రొక్కెను
వినయ మలరగ పలికెనూ

వినవయ్యా గురుస్వామి
విన్నపము నాదొక్కటి
హరిహర బ్రహ్మాదిసురులకు
ఆదిమూలము యవ్వరూ

మదముతో వినిపించరయ్యా
మూలమంతా తెలియగా
అంత శిష్యుల మాటలు విని
లెస్సగా వినిపించెనూ

!! అదికాలము !!

పర బ్రహ్మం పరంతత్వం
పరంజ్యోతి కారణం
భరితముగ ఓంకార మంత్రము
భావమంతయు జెప్పెను

తప్పకను యీ మంత్రజపమును
తపము బాగుగ చేయును
శాంభవి నీకు సాయమవునని
చెలగి దీవెన లిచ్చెను

గురువుచే ఉపదేశమొందెను
కోరి దివిజులు మెచ్చగా
తల్లిదండ్రుల అనుమతంబున
తరలెను వన భూమికీ

పుణ్య తాపోవనము నాకు
పుష్పాండుడప్పుడు పోయాను
సాయకును వైయేండ్లు తపమును
పరగజేశెను దీరుడై

!! ఆదికాలము !!

పంచముఖముల పరంజ్యోతికి
భావమంతయు దెలిసెనూ
పరమ పావని శాంభవప్పుడు
ప్రత్యక్ష మాయను కరుణతో

ఓంకారి తపసు నీకు
వరము యేమిటి అడుగుమూ
శరణు శాంభవి దేవి చౌడమ
శరణు శంకరి అనుచు ప్రొక్కెను

ధర్మ దేవత యియ్యవమ్మా
తనయులని యటి భాగ్యమూ
ధరణిపై మా వంశమెల్లనూ
దాతవై రక్షింపవే

యీ విధంబున వేడుకొనగా
యీశ్వరా పరమేశ్వరీ
వశిమగల బంగారు వన్నెల
శాస బియ్యము లిచ్చెనూ

!! ఆదికాలము!!

అందుకొని ఆ మానవేంద్రుడు
అతిమందంబున చెందియూ
దేవతలు రుషులెల్ల మెచ్చగా
పావనంబుగ కొలనులో

మదముతో జన్మించిరప్పుడు
మున్నూటరువది వీరులూ
అంత అక్కడ దేవికీనీ
అందరును పూజించి మ్రొక్కిరి

యెన్ని దినములు మరువకనుమే
యెప్పుడును మిము తలుతుమూ
మమ్ము మరువక దేవి చౌడమ
మాతవై రక్షింపవే

అనిన వేడిన జగన్మాత
అభయమిచ్చెను కరుణతో

!! ఆదికాలము!!

బ్రహ్మవరమున జనన మొందిన
బాను కులము కడుకుబోయి
కుల గురుండగు మునివరేన్యుని
కోరి సన్నుతి జేసి మ్రొక్కెను

అను దినంబును మరువకను
మేమాత్మలో కొనియాడ గలమని
అనుచు వేడుక చేసి వీరులు
అందరును తాముండగా

రాజ్యమనియనిటి కాంక్ష లేకను
రాజు రుషి పుష్పాండనూ
దేవి చౌడమ నీవే గతియని
తేజమలరగ యుండెనూ

అంతలో సుర వీరులాను
అల్లకల్లోలంబు శాయగ
అఖిల దేవతులెల్ల భయమున
హరి హరాదులు చేరిరీ

!! ఆదికాలము!!

హరి హర బ్రహ్మాది సురులను
అందరును వక చోట కూడిరి
ఆనందముగ లోకమాతను
అందరును కొనియాడిరీ

దేవతలు కొనియాడగా మరి
దేవి చౌడమ వచ్చియూ
యెవరు చేతను ఆపదలు మీ
కేమి కలిగెను చెప్పుమన్నను

హరుని వరమున దినుజు వీరులకు
అందరును బలవంతులై
దేవ లోకము చేరి దివిజులు
దీరులై సాధించినారు

అట్టి దినుజులు గెల్వగాను
అలివి కాదని పలికిరీ
జడియ వద్దని సురుల కెల్లను
చౌడు అభయము లిచ్చెనూ

!! ఆదికాలము!!

జగన్మాత దేవి కదిలెను
చెలగి భూతములెల్ల గొలువగ
తొగమునీంద్రుని చేరి వేడుక
తోడుగా వరసుతులు నడువగ

వర కుమారులు తన్ను గెలువగ
వచ్చనే త్రిపురాలుకూ
త్రిపుర వాసులనెల్ల యిలతో
తీవ్రముగా ఖండించియూ

త్రిపుర పురములు గెలచి చౌడమ
తిరిగి మల్లీ రాగనూ
త్రోవలో సన్మునులు వచ్చి
దొడ్డముగ పూజించి అడిగిన

అడిగినటువలె వరములిచ్చెను
అపుడు చౌడమ పోయనూ
అండజాముని చూచి వరములు
అడుగమని ఒక వరము యిచ్చెనూ

అందుకొని పులమందు జూచి
అందు కన్యకలుండిరీ

!! ఆదికాలము!!

వరములో గనినట్టి బిడ్డలు
గౌరవంబున బొందియు
పరమ శాంభవి చౌడు పలుకులు
యెవరు మీరక యున్ననూ

గోరవరమున జనన మొందిన
కొడుకులై పుష్పాండుజునకూ
వారి వారికి వరుస గలదని
వక ముహూర్తములోననూ

ప్రేమ తోడుత పెండ్లి జేసిరి
పెంపుగా దీవించి తాను
గరిమతో నచ్చోట బాసి
కాశికాపురి చేరెను

అచట కలిగిన సన్మునీంద్రుల
ఆదరించెను ధరణిలో
గౌరవంబున గురము
సురవయా కరుణతో రక్షించెనూ

!! ఆదికాలము!!

59....!! శివా విష్ణు పదము // జయా విష్ణు పదము

జయా విష్ణువు నాభియందున
చతుర్ముఖుడై బ్రహ్మ పుట్టెను
అతని తోడుత సంభవించిరి
బ్రహ్మకును తొమ్మంద్రు పుట్టిరి

అంతలోనే కశ్యపునకు
అమర నలుగురు భార్యలూ
సురులు రాక్షసురులు మొదలుగ
పాములు పక్షూలు పుట్టెను

అష్ట దిక్కులు దేవతూలు
అమరముగ దేవేంద్రుడుండగ
హరుని గూర్చి తపము జేశను
మంద రాగిరి పర్వతంబున

పాయకనూ పండెండు యేండ్లు
బలము తపములు చేయగా
శివుడు మెచ్చి రాక్షసులను
వరములు మీరడగమంటే

అంతటను త్రిపురాలు తిరుగగా
ఆదిశేషుడు చుట్టగాను
యిసుకనే కడుపాలుగాను
మంచి ఉదకము మాకుగాను

ఒకని జంపితే కోటి పుట్టును
వరములు మాకియ్యమనిరి
శివుడు మెచ్చి వరములిచ్చెను
చింత యింతయు లేకనూ

నాడు మా భూతాల పేటకు
నల్లజాన్రై వెలసెను
భక్తితో గొలుతాము రారె
బాల బ్రహ్మశాయనీ

ఎక్కువయిన వరము తీసుక
యెవ్వరిక మాకెదురనీ
ముందు శంభుని గెలుతాముని
రాక్షసులు పలుకంగనూ

తల్లడించెను మూడు లోకము
దండు వెల్లి దారి పెట్టెను
గాలిదేవుడు ఘల్లు పరచెను
అగ్నిదేవుడు అదిరిపోయను

వరుణదేవుని చెరలో పెట్టిరి
యముని దేవుని భంగ పరచిరి
పారిపోయెను బ్రహ్మదేవుడు
బలము చాలక దేవతూలూ

పరామేశుని మొరుగు జొచ్చిరి
వారి బాదలు చెప్పుకునిరీ
వెర్రివాడవు శివుడు నీవు
యిట్ల వరములు యిస్తివంటే

అదరు వద్దని దేవతులకూ
హరుని దండూ వెల్లెనూ

!! నాడు మా భూతాల పేటకు
నల్లజానై వెలసెను
భక్తితో గొలుతాము రారె
బాల బ్రహ్మ శాయనీ !!

మేలు నంది ఎక్కి శివుడు
మేటి దేవతూలు గొలువగా
బ్రహ్మదేవుడు బయలు వెల్లెను
యక్ష కిన్నెర వరులు గొలువగ

కాలదండము ధాత చక్రము
ఘాతముగ త్రిశూల మమిరెను
మించి కన్నుల మంట లెగరగ
మీసములు వడదీయగా

శంకరూడని శంక బిరుదని
పూని ఒక్క బాణ మేశను
అదిరి రాక్షస కోట్లప్పుడు
అంతలో త్రిపురాలు జొచ్చి

పాయకును పండెండు యేండ్లు
పెట్టి ముట్టడి వేసిరి

!! నాడు మా భూతాల పేటకు
నల్లజానై వెలసెను
భక్తితో గొలుతాము రారె
బాల బ్రహ్మ శాయనీ !!

అఖిల దేవతలు కూడిరప్పుడు
అలవి కాదని త్రిపుర వరములు
ఆది విష్ణువుతోన చెప్పిరి
మనమున బహుదాన పురుషుడు

మాయ వేషము దాల్చుకోని
మొదట ఏడ్గురు రాక్షసులనూ
ఆశీర్వాదము శాయగాను
సంతులేని వార్కి మోక్షము

సకల వేదము లందు లేదని
అగ్ని హోమము గావించిరి
అందు రాగి చెట్టు పుట్టెను
శ్రావణ శనివారమందున

రాగిమానుకు నోము చెప్పిరి
మహానోమము నోమించిరి
మాను లోపుల వున్న వారికి
కూడి వండిన మేటి గురుడగు

అండకార్జున పెండ్లాము
అప్పుడే తా గర్భినాయను
తొమ్మిదో గడియాంతరమున
మంచి యోగము రాగనూ

పరంజ్యోతి చౌడు పుట్టెను
చోద్య వేదము లాయను

!! నాడు మా భూతాల పేటకు
నల్లజాన్రై వెలసెను
భక్తితో గొలుతాము రారె
బాల బ్రహ్మ శాయనీ !!

ఆదిశక్తి పుట్టినప్పుడు
ఇసుక కడవలు నిలువదాయను
వామ చుట్టలు వుండ వాయను
మంచి వుదకము రాకపోయెను

బాలగండము చెప్పుమాని
వేద బ్రాహ్మలు అడుగగాను
శిశువు పుట్టిన ముహూర్తంబున
శిరునే త్రిపురాలు అందును

పండెండేండ్లు పాలు వెన్నలు
మంగ స్నానము జేశిరీ
చట్టు రాతి బండలోపల
చౌడు నక్కడ ఉద్భవించిరి

వారి వ్రతములు చెరిచే విఘ్న
వచ్చి శివునితో జెప్పిరి
మందరాగిరి యిల్లు చేరిరి
ఆదిశేషుని నారి గట్టిరి

విష్ణువే బాణమును బూనెను
యంశనై త్రిపురాలు కూలి
వచ్చి శివుని మీద జగడము
చోద్య వేదము లాయను

!! నాడు మా భూతాల పేటకు
నల్లజానై వెలసెను
భక్తితో గొలుతాము రారె
బాల బ్రహ్మ శాయనీ !!

కమ్ముకొనిరి శివుని మీదికి
మహాబాణము లేయసాగిరి
జడిసె శివుడు నిలువ లేక
జగంబెల్లను తల్లడించెను

అంతలో ఒక గుండు యెక్కి
అలసి చట్టూ తీసి వేశను
పటపటాయని బండ పగిలెను
శత్రు సంహారి చౌడు పుట్టెను

చుక్కలే అక్షింతలాయను
సూర్య చంద్రులు కన్నులయిరీ
జడియ వద్దని దేవతులకూ
చౌడు అభయములిచ్చెను

!! నాడు మా భూతాల పేటకు !!

ముగ్గురు మూర్తులు కూడితాము
చౌడు దగ్గరకొచ్చిరీ
ఆడ బాలవు అమ్మ నీవు
అలవిగాదు త్రిపుర వరములు

ఒకని జంపితే కోటి పుట్టును
అలవి గాదె వాడి జగడము
లక్ష కోట్లు మీదికైన
రక్షించి పంపవయ్యా

పలికే పంతము శివుని దగ్గర
పరామేశుడు సంతోషించెను
బ్రహ్మ విష్ణువు ముగురు మూర్తులు
బాలనూ దీవించి పంపిరీ

భద్ర శూలాయుధములిచ్చి
పంపరీ త్రిపురాలు మీదికి
ఘోర సింహము యెక్కి చౌడమ
పెడా బొబ్బలు పెట్టెనూ

తల్లిడించిరి దానవులు
దండి బలముగ గూడక
యవరు పంపితే వచ్చినావు
యెరుక మాకు చెప్ప మనిరి

హరుని బిడ్డను చౌడమాంబను
అసురులకు సంహ్మారినీ
చలగి సింమ్మా నాదమూన
చక్రమున చెండాడెనూ
!! నాడు మా భూతాల పేటకు !!

శతయోజనము నాల్కు పరచెను
చాత శూలము భూనెను
యేశినే కరవాల మూన
పొడిచినే జము దాలమూన

మొదట యిండిన రాక్షసూలను
తలలు ద్రుంచి చాతబట్టెను
దుష్పిక్రై రక్తంబు ద్రావెను
దవళ శంకుల నాదు పట్టెను

హరునకు ఆనవాలు యిచ్చెను
హరి హరా బ్రహ్మాదులపుడు
ఆనంద భరితులైరీ
పూని కురశను పూలవానలు

పోయె పాపము చేయు పుణ్యము
శిరులు సంపదలిచ్చు గుర్రము
సరవయ్యను యేలెనూ
చౌడమ్మ యంట తొగటవీరులు
జంట వచ్చెను చౌడమ్మ

60...!! ఏడుకొండలవాడు !!

ఏడుకొండలవాడు-ఎంతో చల్లనివాడు
నల్లనల్లనివాడు - తెల్లనామము వాడు

కళ్ళల్లో వెలిగేటి - కలిద్రైవమేవాడు
ఇళ్ళల్లో కొలిచేటి - ఇలవేలుపేవాడు

అన్నమయ్యపాటకు -అడుగులేసేవాడు
అలివేలుమంగాకు - ఆటనేర్పెడివాడు

!! ఏడుకొండలవాడు !!

మధువులు చిలికించు -మందహాసమువాడు
వరమూలు కురిపించు - వరదహస్తమువాడు

!! ఏడుకొండలవాడు !!

ఇడుములు తొలగించు - లడ్డూ రుచులవాడు
వడ్డీ అసలు గుంజు - వడ్డీ కాసులవాడు

!! ఏడుకొండలవాడు !!

శంఖూచక్రములెల్ల - చేతబట్టినవాడు
నిండూగ సిరినెల్ల - గుండె దాచినవాడు

పాలు వెన్న పెరుగు - దొంగాలించినవాడు
పదిరూపములతిరుగు - పద్మనాభుడేవాడు

!! ఏడుకొండలవాడు !!

గుండూప్రియుడువాడు - కొండరాయుడువాడు
శేషతల్పమువాడు - నెమలిపింఛమువాడు

దివినుండి భువిపైకి - దిగిన విష్ణువేవాడు
కలిజనులు బ్రోచేటి - కల్పతరువేవాడు

!! ఏడుకొండలవాడు !!

61.. !! వరమియ్యవమ్మ !!

వరమియ్యవమ్మ చక్కని తల్లివమ్మ చల్లని తల్లివమ్మ
వరములిచ్చెడి అమ్మ వనిత చౌడమ్మ

!! వరమియ్యవమ్మ !!

ఇంటింటా బానాలు - జమట పొట్టెలతో
కదలి వచ్చెవమ్మ - కరుణించవమ్మ

!! వరమియ్యవమ్మ !!

కుంకమ బండ్లన్ని - కుదురుగ నిలిపేము
పన్నెరపు బండ్లల్లో పరమ కళ్యాణి

!! వరమియ్యవమ్మ !!

ఘనఘన తప్పెట్లు - కడవ బోనాలతో
కదలి వచ్చెవమ్మ - కాపాడమ్మ
!! వరమియ్యవమ్మ !!

ఊరంత కలతిరిగి - ఊరివాకిలి చేరి
వేప వృక్షము క్రింద, నిలచితివమ్మ
!! వరమియ్యవమ్మ !!

నిలచిన నీవు - కోలచిన వారికి
కొంగు బంగరంబై నిలచితివమ్మ
!! వరమియ్యవమ్మ !!

ఈశ్వరుని జడలల్లె - విడచితివమ్మ
విడచిన నీవు - నందవరమునందు నిలచితివమ్మ
!! వరమియ్యవమ్మ !!

వరమియ్యవమ్మ చక్కని తల్లివమ్మ చల్లని తల్లివమ్మ
వరములిచ్చెడి అమ్మ - వనిత చౌడమ్మ |

!! వరమియ్యవమ్మ !!

62.. !! శ్రీ అమ్మా అమ్మా చౌడమ్మ !!

అమ్మా అమ్మా చౌడమ్మ
ఆదిశక్తివి నీవమ్మా
అందరి శక్తివి నీవమ్మా
మమ్ముల దయతో చూడమ్మ

వేడుక దయతో చూడమ్మ
వేగంగాను రావమ్మ
చల్లని తల్లివి నీవమ్మ
చల్లంగ మము చూడమ్మ

!! అమ్మా అమ్మా చౌడమ్మ !!

ఈశ్వరి పుత్రివి నీవమ్మ
కన్యకవై నిలచితివమ్మ
వైశ్యుల కులమున పుట్టితివమ్మ
వాసవిగా నిలచితివమ్మ

!! అమ్మా అమ్మా చౌడమ్మ !!

కాశీపురమున చేరితివమ్మ
మానసజ్యోతై వెలసితివమ్మ
సాక్షి కొరకై కదలివచ్చి
నందావరమున నిలచితివమ్మ

హరుని చమటన పుట్టితివమ్మ
హరునికి అభయం ఇచ్చితివమ్మ

!! అమ్మా అమ్మా చౌడమ్మ !!

అండా పిండా బ్రహ్మాండంబున
నిండిన తల్లివి నీవమ్మ
అండా జగముల తల్లివి నీవై
ప్రత్యక్షంబై వెలసితివమ్మ

!! అమ్మా అమ్మా చౌడమ్మ !!

శతాయోగమున నాలుకపరచి
చేత శూలంబూనితివమ్మ
మహిసుని మధనం అనిచితివమ్మ
మమ్ములని దయతో చూడమ్మ

!! అమ్మా అమ్మా చౌడమ్మ !!

భూలోకంలో పుట్టితివమ్మ
భూభారమునే మోసితివమ్మ
ఆదియుగమున ముగ్గురు మూర్తుల
ఆధారంబై వెలసితివమ్మ

!! అమ్మా అమ్మా చౌడమ్మ !!

దానవ కులమున పుట్టితివమ్మ

ధనుజులనెల్ల చంపితివమ్మ

దాసుల బ్రోవగ రావమ్మ

కులదైవంబై నిలచితివమ్మ

నందావరము చౌడమ్మ

అమ్మా అమ్మా చౌడమ్మ

ఆదిశక్తివి నీవమ్మా

అందరి శక్తివి నీవమ్మా మమ్ముల దయతో చూడమ్మ



71....!! మంగళహారతులు పాట !!

మంగళహారతి పాట –1

మంగళము మంగళము మాదేవి వచ్చింది
మర్యాద తప్పకా మనము నడుతాము
ఊర ఊర మంచి తోరణంబులు కట్టి
తోరణంబులు కట్టి తోడు తెస్తామా

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయా జయ మంగళం నిత్య శుభ మంగళం

కాశిలో నా మంచి కానుకలిచ్చింది
కాశీ నుంచి వేల కదలి వచ్చింది
వాశి మీరగ నందవర పురమందున
బాగుగా నిలిచిన బంగారుతల్లి

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయా జయ మంగళం నిత్య శుభ మంగళం

కాశీకా పురి నుంచి గర్భాలయము తోడ
వాశి మీరగ నందవర పురికిని
భాసిల్లుతో వచ్చి పాతాళ గృహమందు

బాగుగా నిలిచిన బంగారు చౌడు

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయా జయ మంగళం నిత్య శుభ మంగళం

కమ్మనీ పాయసము కడు మంచి భోజనము
అమృతము నేతులే వడ్డించగా
అతి వేగమున గుర్రం మప్పయ్య గావించీ
మంగహారతులు మలిగే దేవునికినీ...

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయా జయ మంగళం నిత్య శుభ మంగళం



72....!! మంగళహారతి పాట–2

అంబా నీకు మంగాళము మంగాళము
జగదాంబ నీకు మంగాళము మంగాళము
ముక్కంటి రాణి సకియాకు బూని
గ్రక్కున మమ్మేలు చక్కని తల్లీ

"మంగాళము మంగాళము"

దేవాకీ దేవి అమరాగ దేవి
భువన కల్పగవల్లి భుజ కల్పవల్లి

"మంగాళము మంగాళము"

శ్రీశైల గిరియందు చెలరేగి నీ వుండు
వాసిగ నెలకొన్న ఈశ సర్వాణి

"మంగాళము మంగాళము"

నిన్ను నమ్మిన వారిని మన్ననతో నీవు
కన్నా రా శేయగా కాపాడు తల్లీ

"మంగాళము మంగాళము"

73....!! మంగళ హారతి పాట—3

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయ జయతు జగజ్జనని బగలాంబకు
జయ మంగళం నిత్య శుభ మంగళం

మంగళము నందవరమందు నివాసిని కి
మంగళము సకల జన్మావతికి
మంగళము మముబ్రోవు మహనీయమూర్తి కి

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయ జయతు జగజ్జనని బగలాంబకు
జయ మంగళం నిత్య శుభ మంగళం

శ్రీనాధుని పుత్రికిని దృష్ట సంహారికిని
మహిషాసుర గర్వ మర్ధినికిని
అహ కల్ప సోదరికి అన్నపూర్ణేశ్వరి కి
ఇహపరల వరమిచ్చు జగదాంబ కు

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయ జయతు జగజ్జనని బగలాంబకు
జయ మంగళం నిత్య శుభ మంగళం

శంభోని చేపట్టి గణనాయకుని బట్టి
జంభాసురుని చంపి సిరులు మెచ్చి
కాశీ లో నెలకొన్న కనకదుర్గమ్మకు
వాసికెక్కిన నందవరం చౌడమ్మ కు

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయ జయతు జగజ్జనని బగలాంబకు
జయ మంగళం నిత్య శుభ మంగళం

మెరుపు వన్నెల చీర మేలైన సొమ్ములు
బంగారు పచ్చల రవిక తొడిగి
అంగనముతో చెలరేగి హారతులు ఇయ్యంగ
బంగారు తల్లి భగలాంబ కు

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయ జయతు జగజ్జనని బగలాంబకు
జయ మంగళం నిత్య శుభ మంగళం

కమ్మని పాయసము కడుమంచి భోజనము
అమృతము నేతులతో వడ్డించ గా
అతివేగ గుర్రంబు శరభయ్య మదిలోన
అష్ట భోగముల్లిచ్చు భగలాంబకు

జయ మంగళం నిత్య శుభ మంగళం
జయ జయతు జగజ్జనని బగలాంబకు
జయ మంగళం నిత్య శుభ మంగళం


శ్రీ చౌడేశ్వరి దేవి ప్రసన్న:
శ్రీ చౌడేశ్వరి మాట్రిమోనీ
తొగట వీర క్షత్రియ వివాహ వేదిక
ఆన్‌లైన్ వెబ్‌సైట్
రిజిస్టర్ చేసుకోండి మరియు వధూవరులను చూడండి
www.srichowdeshwarimatrimony.com
Whatsapp Help Line 8438515123

